VISALAANDHRA Phone No. 5301

ఉదయం

Regd No. H. 203

# విశాలాంధ్ర

విశాలాంధ్ర
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

| | ఏజెంటుద్వారా | | పోస్టుద్వారా |
|---|---|---|---|
| సంవత్సరానికి | రు. 44-00 | .... | రు. 58-00 |
| నెలకో | 22-00 | .... | 29-00 |
| నెలకు | 11-25 | .... | 14-50 |
| వారకు | 3-75 | .... | 5-00 |

సంపుటి 20 సంచిక 173 | విజయవాడ 30-9-1970 బుధవారం | 6 పేజీలు 12 పై.

కీవ్ నగరానికి శ్రీ గిరి పయనం

కీవ్, సెప్టెంబరు 29

ఉక్రెయిన్ రిపబ్లిక్‌లో రెండురోజుల పర్యటన తరువాత రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు కీవ్ నగరానికి బయలుదేరారు.

విమానాశ్రయంలో రిపబ్లిక్ అధ్యక్షులు, అధికారులు శ్రీ గిరికి వీడ్కోలు ఇచ్చారు.

శ్రీ గిరితో పాటు అదే విమానంలో సోవియట్ ఉపాధ్యక్షులు నడువిస్తున్నారు.

# నాజర్ మృతికి ప్రపంచ నేతల అశ్రుతర్పణి

## తమప్రియతమ నాయకునికి అరబ్ ప్రజల నివాళి, కైరోలో విషాదచ్ఛాయలు

## గురువారం అంత్యక్రియలు; తాత్కాలిక అధ్యక్షుడుగా అన్వర్ సాదత్ ఎన్నిక

కైరో, సెప్టెంబరు 29

ఈజిప్టు విప్లవనేత; ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్ భారతీయ కాల మానంప్రకారం నిన్న రాత్రి 8-45 గంటలకు గుండె పోటుతో మరణించారు. ఆయన వయస్సు 52 సంవత్సరాలు. నాజర్ మృతికి నిఖిల ప్రపంచం వి స్తు పోయింది. దేశ దేశాల నాయకులు ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు.

జోర్డాన్‌లో యుద్ధ జ్వాలలను చల్లార్చడానికి నిర్విరామ కృషి జరిపిన నాజర్, జోర్డాన్ రాజు హుస్సేన్‌కూ గెరిల్లానాయకుడు అరాఫత్‌కూ మధ్య శాంతి ఒప్పందం సాధించి మొన్ననే మరో దౌత్య విజయాన్ని సాధించారు.

భారతీయ కాలమానం ప్రకారం నిన్న రాత్రి 7.45 గంటలకు నాజర్‌కు గుండెపోటు వచ్చిన విషయాన్ని గోపరిచాయి.

జోర్డాన్ సంక్షోభాన్ని నివారించేందుకు జరిగిన అరబ్ శిఖరాగ్రసభ తుది కార్యకలాపాలన్నింటినీ ముగించి, నాజర్ అప్పుడే తన నివాస గృహానికి చేరారని ఈ ప్రకటన పేర్కొన్నది.

ఆయన గత రెండేళ్లుగా రక్త ప్రసరణకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ సోవియట్‌లో చికిత్స పొందిన విషయం ద్వారా ఆరోగ్యంగావున్నారు. ఆయన మృతి ఈజిప్టు ప్రజలనే కాదు యావత్ ప్రపంచాన్ని విషాదానికి గురిచేసింది.

ఆయన దాదాపు సుస్థిరమైన శతీర సౌష్టవం గల నాజర్ 1952 తిరుగుబాటులో అంతర్జాతీయ దృష్టి నాకర్షించారు. ఈ తిరుగుబాటులో ఆయన ఫరూక్ రాజును కూడా దోపిడీ మహమ్మద్ నజీబ్‌ను అధికారం లోకి తెచ్చారు.

1956 లో ఆయన ఈజిప్టు ప్రధాన మంత్రి పైన గవర్నరు అయ్యారు. 1956 లో ఆయన ఈజిప్టు అధ్యక్షులైనారు.

నాజర్ మరణ వార్తను అరబ్ రిపబ్లిక్ ఉపాధ్యక్షుడు ఎస్. సాదత్ భారత కాలమానప్రకారం నిన్న తెల్లవారుజామున 1.40 గంటలకు రేడియోలోనూ, టెలివిజన్‌లోనూ దుఃఖ స్వరంతో ప్రసారం చేశారు.

ఈ వార్తవినడంతో ఈజిప్టు ప్రజానీకం దిగ్భ్రాంతి చెందారు. ఈ వార్త వారికి నమ్మశక్యంగాలేదు. నిన్న సాయంత్రం కైరో రేడియో తన కార్యక్రమాలను ఆకస్మికంగా ఆపివేసి ఖురాన్ పఠనం వినిపించడంతో జనం తుదోన తండాలుగా తీసుకుంటూ కైరో వీధులకు చేరారు.

ఉపాధ్యక్షుడు సాదత్ పదవీప్రమాణంతో దగ్గుతితో ఇలా ప్రకటించారు:

"అత్యంత అమూల్యమైన, అత్యంత ధైర్య సాహసాలు గలిగిన వ్యక్తిత్వం మనిషి. అరబ్ రిపబ్లిక్, అరబ్ జాతి, మొత్తం మానవజాతి కోల్పోయింది."

జోర్డాన్ రాజు హుస్సేన్‌కూ, గెరిల్లా నాయకుడు అరాఫత్‌కూ మధ్య మొన్న జరిగిన శాంతి ఒప్పందాన్ని గురించి ప్రస్తావించి అరబ్‌జాతి ఎప్పుడూ ఐక్యంగా వుండేలా ఉమ్మడి విషాద ఎదిరిస్తేని నివారించడానికి నాజర్

(మిగతా 2వ పేజీలో)

## నాజర్ తుది ఘడియలు

కైరో, సెప్టెంబరు 29

'నేను బాగా నిద్రపోవాలని కోరుకుంటున్నాను'. విప్లవనేత నాజర్ నరికిన తుది పలుకులిని.

నాజర్ గడిపిన చివరి ఘడియలు అతి ఆత్రుతతో నిండి ప్రవర్తించింది.

అరబ్ రాష్ట్రాల శిఖరాగ్రసభకు హాజరైన నాజర్ తీవ్రమైన అలసట చెందారని నాజర్ ఆప్త మిత్రుడు, సమాచారశాఖ మంత్రి మహమ్మద్ హసనీన్‌హైకల్ తెలియజేశారు.

ఆదివారం నాజర్‌ను చూసి తహసీల్ కొంతకాలంపాటు విశ్రాంతి తీసుకొనవలసిందని ఆర్థ్రత కలతతో కోరాను.

"నేను బాగా ప్రవర్తిస్తున్నాను" అని దృఢంగా పలికారు నాజర్.

శుక్రవారం అధ్యక్ష ఎమీర్‌ను పర్యటించబోయేటప్పుడు నాజర్ కైరో విమానాశ్రయానికి వెళ్ళారు. విమానం సమీపాశ్రయానికి వచ్చి పోవటాన్ని నాజర్ చూస్తుండగానే కొద్దిగా తల తిప్పుకున్నట్లు నాజర్ భావించారు. నీరసంగా వున్నారని అన్నారు. తనను తీసుకెళ్ళటానికి వచ్చిన కారులో కూర్చుని తన కాళ్ళను ఆయన చాచి కోరారు. ఈ విషయమూ ఆయన వారు గోరటం ఆపడు. వెంటనే ఒక కారు వచ్చి రవ్వే మీద గా ఆయనను తీసుకు వెళ్ళింది.

వెంటనే డాక్టర్ మానీహమీద్ ఆయనను చూచుటకు వెళ్ళారు.

డాక్టర్ హమీద్‌కు ఆ హోటల్ యజమాని కైరో నుండి డాక్టర్లు వస్తున్నారు.

గుండెపోటు తీవ్రంగా వచ్చినందువలన నాజర్ బ్రతికి బాగుండలేదని వారు గమనించారు. గుండె గూడ క్రమ పద్ధతిగా కొట్టుకొనటం లేదని వారు గమనించారు.

వెంటనే అత్యవసర, ఎలక్ట్రిక్ షాక్ ట్రీట్‌మెంటుకు సన్నాహాలు చేశారు.

కాని 1½ గంటల తరువాత సమీపాన డాక్టర్లు అయన ఆశలను వదిలేశారు.

ఆయన గుండెను స్వయంగా చేయాలని డాక్టర్లు ఎవరి 15 నిమిషాలు ప్రయత్నించారు.

తప్పిపోయిన పుడు తొలివాడుగా

(మిగతా 5 వ పేజీలో)

## "రాజనీతిజ్ఞుడు, ధీశాలి"

కైరో, సెప్టెంబరు 29

నాజర్ మరణవార్త వ్యాపించగానే యావత్తు ప్రపంచం విషాద సాగరంలో మునిగిపోయింది.

సూయజ్ కాలువను జాతీయం జేసిన ధీరుడు, పశ్చిమాసియా సంక్షోభంలో మొక్కవోని ధైర్యంతో నిలిచిన వీరుని మరణానికి తమ సంతాపాలను, జోహార్లను అందజేస్తూ పలు దేశాధి నేతలు పంపిన సందేశాలు కుప్ప తెప్పలుగా వచ్చి పడుతున్నాయి.

ఢిల్లీనూ అన్ని రాష్ట్రాలవారి నగరాలనూ నాజర్ మరణానికి సంతాప సూచకంగా సంతాపాలను అవనతం గావించారు.

అరబ్ ప్రజల విచారంలో భారతీయులు పాలుపంచుకుంటున్నారని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ తమ సంతాప సందేశంలో తెలిపారు.

విజ్ఞత, ధైర్యంగల నాయకుడుగానూ రాజనీతిజ్ఞుడుగానూ ప్రపంచం ఎప్పుడూ నాజర్‌ను గుర్తుంచుకోగలదని శ్రీమతి గాంధీ అన్నారు.

భారత్‌కూ, ప్రపంచంలో విముక్తి పోరాటాలు అంకితమైన ప్రజలకు నాజర్ ఎప్పుడూ గుర్తుకు వస్తాడు నాజర్ మరణం వ్యక్తిగతంగా నన్ను విచారసాగరంలో ముంచింది. ఆయన మా తండ్రిగారి స్నేహితుడు. అతని వివాహానికి నాను రూపకల్పన చేశారు అని ప్రధాని పేర్కొన్నారు.

నాజర్ విద్యార్థులకు క్షణం. యీ క్లిష్ట సమయంలో, సాహసోపేతులైన అరబ్ ప్రజల సమస్యకు లొంగరనటంలో నాకెట్టి సందేహం లేదు అని ప్రధాని అన్నారు.

### సోవియట్ సంతాపం

ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్ మరణానికి సోవియట్ ప్రజల సంతాపాన్ని సోవియట్ దౌత్యవ్యవహార వ్యవహారాల పోలిసు

(మిగతా 5 వ పేజీలో)

## కడసారి దర్శనం, కన్నీటి వీడ్కోలు

కైరో, సెప్టెంబరు 29

నాజర్ మృతి చెందారన్న వార్త విన గానే, కైరో నగర మంతటా విషాదఛాయలు అలుముకొన్నాయి. "ఈ వార్త మన దేశానికి పిడుగుపాటు" అంటూ అనేక మంది ప్రజలు విలపించారు.

దేశం నలుమూలలనుండి అసంఖ్యాకంగా ప్రవాహం నాజర్ భౌతిక కాయాన్ని తుది సారిగా సందర్శించేందుకు ప్రవాహ సదృశంగా రాజధాని నగరానికి తరలి వస్తున్నారు. అనేకమంది స్త్రీలు ఈ వార్త విని దుఃఖంలోనే మూర్ఛపోయారు.

"అయస్థానాన్ని ఎవరు పూరించగలరు" అని మీడియా ప్రసంగం ప్రతిధ్వనిస్తూ నిలిపివేస్తున్నాయి.

"ఈ విద్యార్థి దశలో కాలంలో మాకు కావలసింది ఆయనే. ఈతరానికి గర్వకారణంగా మన గిరిగేలా జాతి గర్వాన్ని తీసుకునే మా డు ప్రసాదించారు. అరబ్ ప్రపంచాన్ని ప్రధాన చేశారు. ఆయనను మొత్తం అరబ్ ప్రజానీకానికి మహా వ్యక్తిగా ఆయ అపెక్షిత

విశ్వవిద్యాలయం నుండి వచ్చిన ఒక విద్యార్థి కైరోలో చెప్పారు.

కైరోకు 23 మైళ్ళ దూరంలోవున్న అధ్యక్షుడి నివాసభవనాన్ని సందర్శించేందుకు విస్తృ సాయంత్రం వేలాది మంది స్త్రీలు, పిల్లలు పురుషులూ రోడ్డు పొడవునా తరలివెళ్ళారు.

కైరోనగరంలో ప్రధాన వీధులన్నింటా పోలీసు బందోబస్తు ఇచ్చింది. నిన్న రాత్రంతా కైరోలో ప్రజాభిప్రాయం స్తబ్ధతతో గడిపిన్నట్లుగా కనిపించింది.

## హైద్రాబాద్‌లో జెండాల అవనతం

హైద్రాబాద్, సెప్టెంబరు 29

అధ్యక్షులు నాజర్ మృతికి సంతాప సూచకంగా హైద్రాబాద్‌లోని ప్రభుత్వ కార్యాలయాలన్నింటిపైన పతాకాలను అవనతం చేశారు.

కేంద్రప్రభుత్వం ఆదేశంమేరకు తెలుగు సంచికలు, కొంటాయి. తదితర రాష్ట్రాల రాజధానులలోకూడా జండాలను మృతికెందిన నాయకునికిగౌరవసూచకంగా అవనతంచేశారు.

## అంత్య క్రియలకు ఉపరాష్ట్రపతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 29

అక్టోబర్ 1 వ తేదీన జరిగే నాజర్ అంత్య క్రియలలో భారతదేశం తరపున ఉపరాష్ట్రపతి శ్రీ జి.యస్ పాఠక్ పాల్గొంటారు.

## నాజర్ వారసుడు?

కైరో, సెప్టెంబరు 29

నాజర్ మృతి చెందిన తరువాత ఆయన స్థానం ఎవరికి లభిస్తుందనే విషయమై తర్జన భర్జనలు జరుగుతున్నాయి

ఉపాధ్యక్షులు అన్వర్ సాదత్‌ను కాని అలీ సాబ్రీకాని ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షులుగా ఎన్నుకోవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

## అటార్నీ జనరల్ పై చరణ్‌సింగ్ ఆరోపణ

లక్నో, సెప్టెంబరు 29

తనను రాజీనామా చేయమనటానికి రాష్ట్ర గవర్నర్‌కు హక్కులేదని వచనాలు చేస్తూ నిన్నరాత్రి యు.పి ముఖ్యమంత్రి శ్రీ చరణ్ సింగ్ గవర్నర్‌కు లేఖ పంపారు.

ఒక మిశ్రమ ప్రభుత్వంలో మెజారిటీపార్టీ మద్దతు ఉపసంహరించు కొన్నప్పుడు ముఖ్యమంత్రితానీతానూ చేసే తీరాలనే అభిప్రాయం వ్యక్తపరచడానికిఅట్టి శాసనసభ్యుల సంఖ్యాంగ ప్రాతిపదికలేదు అనినూడా ఆయన వచనాలు చెప్పారు.

ఈ లేఖ రాత్రి 11 గంటలకు రాజభవనంలో అందజేయబడింది. దీనికన్నా ముందు శ్రీ జె.పి. గోపాలరెడ్డి ఆ లేఖను నేటి ఉదయమే చూచారు.

శ్రీ చరణ్‌సింగ్-ఉత్తర ప్రత్యుత్తరాలలో సహా ఈ లేఖను కూడా నేటి ఉదయం రాజభవన్ ప్రతినిధి పత్రికల వారికి విడుదల చేశారు.

మిశ్రమ ప్రభుత్వం మనుగడ ఇక లేదనే నెపం వారిపైనకాకుండా అటార్నీ జనరల్ యిచ్చిన తీర్పులను ప్రస్తావిస్తూ అని అడ్డాలను

(మిగతా 2 వ పేజీలో)

## యు. పి. గవర్నరుకు నాలుగుసార్లు విజ్ఞప్తి

లక్నో, సెప్టెంబరు 29

ఉత్తర ప్రదేశ్ శాసనసభలో నాలుగు ప్రతిపక్షపార్టీల నాయకులు గవర్నరు శ్రీ బి. గోపాలరెడ్డిని కలుసుకొని, కొంతమంది మంత్రులను బహిష్కరించాలనే ముఖ్యమంత్రి సలహాను గవర్నరు ఆమోదించాలా? అవసరంలేదా అన్న సమస్యపై సుప్రీం కోర్టుకు వివేచించవలసిందిగా కోరారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తా నాయకత్వాన 18 మంది సభ్యులగల నాలుగు పార్టీల ప్రతినిధులు రాజీనామా చేయవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్‌నుఅభ్యర్థించిన అభిప్రాయాన్ని ఉపసంహరించుకోవాలికోరారు.

శ్రీ చరణ్‌సింగ్‌కు మెజారిటీ వున్నదా లేదా అనే విషయాన్ని తేల్చి ఇవ్వవలసిందిగా కోరిన పత్రికలకు నేనే వారు పేర్కొన్నారు.

కాంగ్రెస్ సమావేశాన్ని ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి సన్నద్ధంగా వున్నందువలన శ్రీ చరణ్‌సింగ్ రాజీనామా చేయమనటంలో అర్థం లేదని వారు అన్నారు.

## విజయవంతమైన శ్రీ గిరి పర్యటన

### మాస్కోలో అధికారుల అంచనా

మాస్కో, సెప్టెంబరు 29

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి 10 రోజుల సోవియట్ పర్యటన బ్రహ్మాండమైన విజయంగా ఇక్కడ అధికారులు పేర్కొంటున్నారు.

రెండు దేశాలమధ్య అవగాహనను, స్నేహ సంబంధాలను మరింత వృద్ధిపరచేందుకు శ్రీ గిరి పర్యటన కొంతవరకు తోడ్పడిందని ఈ అధికారులు తెలియచేస్తున్నారు.

శ్రీ గిరి పర్యటన కొరకు సోవియట్ యూనియన్‌లో చేసిన ఏర్పాట్లు అనుకున్న దానికన్న చాలా బాగా వున్నాయని భారతీయ అధికారులు తెలియజేశారు. రాష్ట్రపతితోపాటు సోవియట్ ఉపాధ్యక్షులు కంచెవ్ అక్టోబర్ మండి మాస్కో రావటం యీ సందర్భాన్ని ధృవపరుస్తుందని అధికారులు తెలియచేస్తున్నారు.

శ్రీ గిరి పర్యటన సుహృద్భావ మైత్రి దైనస్థితికి సోవియట్ అధ్యక్షులు పోడ్గోర్నీ అనేక ప్రసంగ సమస్యలపై శ్రీ గిరితో సుదీర్ఘమైన సంప్రతింపులు జరిపారు.

శ్రీ గిరితో ఆనేక కార్యక్రమాలలో పోడ్గోర్నీ పాల్గొన్నారు.

శ్రీ గిరితో బ్యాలెట్ నృత్యప్రదర్శనలోను భారత రాయబారి యిచ్చిన విందులోను, పోడ్గోర్నీ పాల్గొన్నారు. సాధారణంగా యిటువంటి కార్యక్రమాలలో సోవియట్ అధ్యక్షులు పాల్గొనరు.

ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్న సోవియట్ ప్రధానమంత్రి అలెక్సీ కొసిగిన్ మాస్కోలో లేనందువలన తాత్కాలిక ప్రధానమంత్రి వి. యస్. పాంపిస్కీ అన్ని ప్రధాన తర్పణలను పాల్గొన్నారు.

తర్పణ సందర్భంగా ప్రస్తావనకు వచ్చిన తోడ్పాటు పరిణామాలు, వలస వ్యతిరేకత, తరితర సమస్యలపై రెండు దేశాల నాయకులు ఒకేరకమైన అభిప్రాయాలను వెలిబుచ్చారు. అనేక ప్రసంగ సమస్యలపై రెండు దేశాల అభిప్రాయాలలో సన్నిహిత సామీప్యం వున్నది.

భారత్ - సోవియట్ సంబంధాలు మెరుగు అవుతుండటం వల్ల రెండు దేశాల నాయకులు సంతృప్తి వెలిబుచ్చారు.

అనేకమంది చైనాకున్న స్థానంపై సామ్యంగల అభిప్రాయాలను నాయకులు వెలిబుచ్చారు.

విశాలాంధ్ర
రాజకీయ వారపత్రిక
1-10-70 సంచిక విశేషాలు

★ భారత విప్లవం - గాంధీజీ పాత్ర —శ్రీ ఎస్.ఎ. డాంగే
★ ఆంధ్రలో భూపోరాట పురోగమనం - ఒక సమీక్ష
★ బొకారో నిర్మాణం - వాస్తవాలు
★ సోవియట్-అమెరికా జీవన ప్రమాణాలు - ఒక పరిశీలన
★ ఇండోనేషియా కమ్యూనిస్టుపార్టీ కార్యకలాపాలు
★ తూర్పుగోదావరి జిల్లాపరిషత్ ఎన్నికలు - సమీక్ష
★ నిరుద్యోగి నిర్యాణం - సోమసుందర్ గేయం
★ వార్తావళి, కార్టూన్‌లు వగైరా....

ప్రత్యేక ప్రదర్శనలు
అక్టోబర్ 1 వ తేదీ
రాత్రి 10 గంటలకు
హైదరాబాద్...బసంత్‌లో
విజయవాడ...అలంకార్‌లో
హైదరాబాదులో ప్రత్యేక ప్రదర్శనలుగలవు.
ఈరెండు ప్రదర్శనలకు వచ్చేటికాబడిమొత్తం
వరద బాధితుల సహాయనిధికి
సమర్పించబడును.

అక్టోబర్ 2 విడుదల!

అధిక ధనవ్యయ ప్రయాసలతో
నిర్మింపబడిన ప్రథమ సాంఘిక
ఫోర్టీ ఎక్స్‌ట్రా కలర్
అపూర్వ కళాఖండం!

ఇద్దరు అమ్మాయిలు
ఎక్స్‌ట్రా కలర్ - జెమిని
శ్రేష్ఠ-నక్షత్రం పుట్టెను
రచన. డి.వి.నరసరాజు. సంగీతం. కె.వి.మహాదేవన్
నవయుగ

భూ ఆక్రమణ పోరాటం

# పలుచోట్ల పికెటింగ్, అరెస్టులు

మానుకోట, సెప్టెంబరు 25

వరంగల్ జిల్లా మానుకోటలో యీ రోజు 500 మంది పికెటింగు జరిపారు. ఈ పికెటింగులో 25 గ్రామాలనుండి వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

అంతకుముందు పట్టణ ప్రధాన వీధులలో ఎర్రజెండాలు చేబూని. ఆక్రమించిన భూములు అన్నీ పట్టాలివ్వాలి, బంజరు భూములను పేదలకు పంచాలి, ఆక్రమణదారులపై పెట్టిన కేసులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## 300 ఎకరాల ఆక్రమణలు

తిరుపతి, సెప్టెంబరు 28

శ్రీయుతులు కృష్ణారెడ్డి, రఘునాథరెడ్డి, వసుంధరరెడ్డి, రాధయ్య, జి. కృష్ణారెడ్డి, గుర్నాథం నాయకత్వాన 30 మంది హరిజన వ్యవసాయ కార్మికులు కుడివేట్ల నమీపానగల 300 ఎకరాల అటవీ భూములను నేడు ఆక్రమించారు.

వీరందరినీ పోలీసులు అరెస్టుచేసి విడుదలకు తీసుకువెళ్ళారు.

## పత్తికొండలో

పత్తికొండ, సెప్టెంబరు 30

కర్నూలు జిల్లా పత్తికొండ భూ ఆక్రమణ ఉద్యమంలో ఇంతవరకు 2,500 మంది పాల్గొన్నారు.

ఇంతవరకు 500 మంది అరెస్టుఅయ్యారు. అరెస్టు అయిన వారిలో తదుపుల్ రామయ్య, వీరభద్రయ్య, వెంకటేశ్వర్లు ఉన్నారు. 70 సంవత్సరాల వృద్ధుడు హనేమ్ భూ ఆక్రమణ ఉద్యమంలో పాల్గొంటున్నారు. 1/7, 101 సెక్షన్ క్రింద వీరి అరెస్టులు జరిగాయి.

## దాసరి ప్రభృతుల విడుదల

తుమ్మపూడి సెప్టెంబర్ 28

తిరుపూరు తాలూకా బూపోరాట సందర్భంగా అరెస్టుచేయబడ్డ కృష్ణాజిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణరావు తదితర నాయకులు నేడు తిరుపూరు జైలునుండి విడుదలచేయబడ్డారు.

విడుదల చేయబడినవారిలో తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ సుందర వీరభద్రరావు, తిరుపూరు తాలూకా కమ్యూనిస్టు నాయకులు యుతులు కామిశెట్టి కోటయ్య, కామిశెట్టి కృష్ణయ్య, పొన్నకంటి అప్పారావు, కూనపురాజు సత్య సర్పంచ్ శ్రీ పుల్లారి వెంకయ్య, శ్రీయుతులు కొండవర్లి నాగబత్తరావు, దాసరి వెంకటేశ్వరరావు, తూటా పుల్లయ్యలు ఉన్నారు.

## కావలి తాలూకాలో 200 ఎకరాలు ఆక్రమణ

కావలి, సెప్టెంబరు 25

నెల్లూరుజిల్లా, కావలి తాలూకా, కోవూరు, వల్లపుడూరు, కొత్తూరుగ్రామ అటవీ ఇంజను 200 ఎకరాలు తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ షేక్ భాషింగారి నాయకత్వాన 30 మంది పేదప్రజలు ఆక్రమించారు. ఆక్రమించిన భూములో చెట్లు చిన్న చిన్న తుప్పుడుకొట్టి వ్యవసాయపనులు ప్రారంభించారు. అరెస్టులు ఏమీజరగలేదు.

## శ్రీ రామకోటయ్య ప్రభృతులకు శిక్ష

నెల్లూరు, సెప్టెంబరు 28

ఈనెల 22 న వెల్లంటి గ్రామ బంజరు ఆక్రమించిన సందర్భంలో పోలీసులు అరెస్టు చేసిన శ్రీ పడుమూరి రామకోటయ్య, శ్రీ పి. దశరథరామయ్య మరో 46 మందికి ఈ నెల 23 న పట్టుకాసు మెజిస్ట్రేట్ అక్టోబరు 5 వ తేదీ వరకు శిక్ష విధించాడు

నెల్లూరు తాలూకా పడమటూరు గ్రామ అటవీ బంజరును ఆక్రమించిన శ్రీ యం. రాజు తుంద్రయ్య, కటికాల శేషయ్యతోసహా 30 మందికి పచ్చేనెల 7 వ తేదీ వరకు శిక్ష విధించారు

## నెల్లూరు జిల్లాలో అరెస్టులు

నెల్లూరు, సెప్టెంబరు 28

నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకా దగదర్తి గ్రామంలో ఈ రోజు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు శ్రీ కల్లూరి చంద్రమౌళి, అడివయ్యలతో సహా 7 గురు కార్యకర్తలను పోలీసులు ఇళ్ళవద్దనే అరెస్టుచేశారు. వీరిపిబ్బుచిరెడ్డి పాలెం పోలీసుస్టేషనుకు తీసుకుపోయారు.

ఈ నెల 24, 23 తేదీలలో దగదర్తి అటవీ బంజరును శ్రీ చంద్రమౌళి నాయకత్వాన పేద ప్రజలు ఆక్రమించారు

## పరంగల్ లాఠీఛార్జిపై విద్యార్థి ఫెడరేషన్ ఖండన

వరంగల్, సెప్టెంబరు 28

ఈ నెల 25 న ఆక్రమించిన భూములకు పట్టాలివ్వాలి, పేదప్రజలకు బంజరు భూములను పంచాలని సత్యాగ్రహం చేస్తున్న ప్రజలపై పోలీసులు జరిపిన పాశవిక లాఠీఛార్జిని పట్టణ విద్యార్థి ఫెడరేషన్ ఖండించింది. ఇందుకు బాధ్యులైన వారిపై విచారణ జరిపి శిక్షింపవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

## చంద్రగిరిలో పికెటింగు

చంద్రగిరి, సెప్టెంబరు 25

ఈ నెల 25 వ తేదీ చంద్రగిరి తాలూకా ఆఫీసు ముందు తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ రమణారెడ్డి నాయకత్వాన 500 మంది ప్రజలు పికెటింగు జరిగాయి.

అంతకుముందు ఆక్రమించిన భూములకు పట్టాలివ్వాలి, బంజర్లను వెంటనే పంచాలి అని నినాదాలుచేస్తూ పట్టణ ప్రధాన వీధులలో ఊరేగింపు జరిపారు.

సాయంత్రం బహిరంగసభ జరిగింది. ఆ సభలో జిల్లాకార్యదర్శి శ్రీ జె. కృష్ణారెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

## పిఠాపురంలో సత్యాగ్రహం

పిఠాపురం, సెప్టెంబరు 25

తాలూకాకార్యదర్శి శ్రీ మొగలి సూర్యారావు, స్వవ్యవసాయ కార్మికసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ చిట్టాడ చిన్నలనాయకత్వాన 50 మంది తాలూకా ఆఫీసు ముందు సత్యాగ్రహం జరిపారు.

కాకిబ్బాడు లేనందున, కానీబ్బాడు గుమస్తాకు వీరు ఒక మెమొరాండం సమర్పించారు.

ఆ మెమొరాండంలో, అక్రమించిన భూములకు వెంటనే పట్టాలివ్వాలి. బంజరు భూములను పేదలకు పంచాలి, ఆక్రమణదారులపై పెట్టిన కేసులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## 300 ఎకరాల ఆక్రమణలు

తిరుపతి, సెప్టెంబరు 28

శ్రీయుతులు కృష్ణారెడ్డి, రఘునాథరెడ్డి, వసుంధరరెడ్డి, రాధయ్య, జి. కృష్ణారెడ్డి, గుర్నాథం నాయకత్వాన 30 మంది హరిజన వ్యవసాయ కార్మికులు కుడివేట్ల సమీపానగల 300 ఎకరాల అటవీ భూములను నేడు ఆక్రమించారు.

వీరందరినీ పోలీసులు అరెస్టుచేసివిడుదలకు తీసుకువెళ్ళారు.

## పత్తికొండలో

పత్తికొండ, సెప్టెంబరు 30

కర్నూలు జిల్లా పత్తికొండ భూ ఆక్రమణ ఉద్యమంలో ఇంతవరకు 2,500 మంది పాల్గొన్నారు.

ఇంతవరకు 500 మంది అరెస్టుఅయ్యారు. అరెస్టు అయిన వారిలో తదుపుల్ రామయ్య, వీరభద్రయ్య, వెంకటేశ్వర్లు ఉన్నారు. 70 సంవత్సరాల వృద్ధుడు హనేమ్ భూ ఆక్రమణ ఉద్యమంలో పాల్గొంటున్నారు. 1/7, 101 సెక్షన్ క్రింద వీరి అరెస్టులు జరిగాయి.

## దాసరి ప్రభృతుల విడుదల

తుమ్మపూడి సెప్టెంబర్ 28

తిరుపూరు తాలూకా బూపోరాట సందర్భంగా అరెస్టుచేయబడ్డ కృష్ణాజిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణరావు తదితర నాయకులు నేడు తిరుపూరు జైలునుండి విడుదలచేయబడ్డారు.

విడుదల చేయబడినవారిలో తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ సుందర వీరభద్రరావు, తిరుపూరు తాలూకా కమ్యూనిస్టు నాయకులు యుతులు కామిశెట్టి కోటయ్య, కామిశెట్టి కృష్ణయ్య, పొన్నకంటి అప్పారావు, కూనపురాజు సత్య సర్పంచ్ శ్రీ పుల్లారి వెంకయ్య, శ్రీయుతులు కొండవర్లి నాగబత్తరావు, దాసరి వెంకటేశ్వరరావు, తూటా పుల్లయ్యలు ఉన్నారు.

## విశ్వేశ్వరరావు ప్రభృతుల విడుదల

విజయవాడ, సెప్టెంబరు 28

కృష్ణాజిల్లా మైలవరం మండలం ఇబ్రాహీంపట్నం దీపనాడు ఎంబాంకు పోరాటం సందర్భంగా అరెస్టుయిన వారిలో తమలేనపల్లి గ్రామవాడ నల్ జైల్‌నుండి విడుదల చేశారు.

విడుదల అయినవారిలో శ్రీ యం. రామ వెల్లంకి విశ్వేశ్వరరావు, పొట్ట నాగేశ్వరరావు (యస్. యస్. వి), షేక్ వహబ్, జమంద్ బాజీయా, షేక్ జంగా పుల్లయ్య తదితరులు ఉన్నారు.

## నెల్లూరు జిల్లాలో అరెస్టులు

నెల్లూరు, సెప్టెంబరు 28

నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకా దగదర్తి గ్రామంలో ఈ రోజు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు శ్రీ కల్లూరి చంద్రమౌళి, అడివయ్యలతో సహా 7 గురు కార్యకర్తలను పోలీసులు ఇళ్ళవద్దనే అరెస్టుచేశారు. వీరిపిబ్బుచిరెడ్డిపాలెం పోలీసుస్టేషనుకు తీసుకుపోయారు.

ఈ నెల 24, 23 తేదీలలో దగదర్తి అటవీ బంజరును శ్రీ చంద్రమౌళి నాయకత్వాన పేద ప్రజలు ఆక్రమించారు

## పరంగల్ లాఠీఛార్జిపై విద్యార్థి ఫెడరేషన్ ఖండన

వరంగల్, సెప్టెంబరు 28

ఈ నెల 25 న ఆక్రమించిన భూములకు పట్టాలివ్వాలి, పేదప్రజలకు బంజరు భూములను పంచాలని సత్యాగ్రహం చేస్తున్న ప్రజలపై పోలీసులు జరిపిన పాశవిక లాఠీఛార్జిని పట్టణ విద్యార్థి ఫెడరేషన్ ఖండించింది. ఇందుకు బాధ్యులైన వారిపై విచారణ జరిపి శిక్షింపవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

## చంద్రగిరిలో పికెటింగు

చంద్రగిరి, సెప్టెంబరు 25

ఈ నెల 25 వ తేదీ చంద్రగిరి తాలూకా ఆఫీసు ముందు తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ రమణారెడ్డి నాయకత్వాన 500 మంది ప్రజలు పికెటింగు జరిగాయి.

అంతకుముందు ఆక్రమించిన భూములకు పట్టాలివ్వాలి, బంజర్లను వెంటనే పంచాలి అని నినాదాలుచేస్తూ పట్టణ ప్రధాన వీధులలో ఊరేగింపు జరిపారు.

సాయంత్రం బహిరంగసభ జరిగింది. ఆ సభలో జిల్లాకార్యదర్శి శ్రీ జె. కృష్ణారెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

## పిఠాపురంలో సత్యాగ్రహం

పిఠాపురం, సెప్టెంబరు 25

తాలూకాకార్యదర్శి శ్రీ మొగలి సూర్యారావు, స్వవ్యవసాయ కార్మికసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ చిట్టాడ చిన్నలనాయకత్వాన 50 మంది తాలూకా ఆఫీసు ముందు సత్యాగ్రహం జరిపారు.

కాకిబ్బాడు లేనందున, కానీబ్బాడు గుమస్తాకు వీరు ఒక మెమొరాండం సమర్పించారు.

ఆ మెమొరాండంలో, అక్రమించిన భూములకు వెంటనే పట్టాలివ్వాలి. బంజరు భూములను పేదలకు పంచాలి, ఆక్రమణదారులపై పెట్టిన కేసులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## శ్రీకరుణాకరన్ ప్రకటన

### కేరళ మంత్రివర్గం ఏర్పాటుపై

తిరువనంతపురం, సెప్టెంబరు 28

కాంగ్రెస్ శాసనసభా పార్టీ నాయకులు శ్రీ కరుణాకరన్ పత్రికల వారితో మాట్లాడుతూ అధికారంలో లేకుండానే బాధ్యతను చేపట్టే వైఖరిని తమ పార్టీ అవలంబిస్తుందని చెప్పారు.

శ్రీమినన్ మంత్రివర్గానికి 1969 లో ఇచ్చిన మద్దతును, ప్రస్తుత పద్ధతుకు లేదాగూర్చి ప్రశ్నించగా 1960 - సమస్యల యోగ్యతా యోగ్యతలను బట్టి మద్దతిచ్చాము ప్రస్తుతం అధికార సంఘటనలో మేమొక భాగం. ఇది మినిస్ట్రీ కాదు అని అయన అన్నారు.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ కమ్యూనిస్టుపార్టీ నాయకత్వానఉన్న సంఘటన ఒక భాగం. కాంగ్రెసుపార్టీ మరొక భాగం - రెండూకలసి అధికార సంఘటనగా రూపొందించి అన్నారు.

మేము పెట్టిన ఒకేఒకవిజ్ఞప్తి ఏమంటే కార్యక్రమాల అమలు. కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన ఉన్న సంఘటన, కాంగ్రెసుల కార్యక్రమాలను దృష్టించి అమలుపరచాలి ఉంది అని అయన తెలిపారు.

బహుసంఘటన, కాంగ్రెస్ సంధాన కమిటీ విధాన సమస్యలను పరిష్కరించిఅమలు పరుస్తుందన్నారు. నూతన మంత్రివర్గం అక్టోబర్ 4 వ తేదీన ప్రమాణ స్వీకారం చేసువచ్చని అయన అన్నారు.

133 గురు సభ్యులున్న కేరళ రాష్ట్ర శాసనసభలో వివిధ పార్టీల బలాబలాలిలా ఉన్నాయి: కమ్యూనిస్టుల నాయకత్వాన ఉన్న బహుసంఘటన-37 (కమ్యూనిస్టు 16, యునైటెడ్ - 12, ఆర్. యస్. పి. - 6, పి. యస్. పి. 3,), కాంగ్రెసు 36.

మార్క్సిస్టుపార్టీ నాయకత్వాన ఉన్న సంఘటన 38 (మార్క్సిస్టు 28, యస్. యస్ పి. 7, కె. టి. పి. 2, కె. యస్ పి. 2) కేరళ కాంగ్రెసు 14, ముస్లిం.పి 3, ఇండిపెండెంట్లు 1 ఇండిపెండెంట్లపేరుతో గెలిచిన 4 గురు సంకీలేటు వారున్నారు.

## శివనాంబారతి పగటికలలు

కొచ్చిన్, సెప్టెంబరు 28

కేరళలో కాంగ్రెసు పద్ధతుతో ఉన్న బహుసంఘటన ఎంతోకాలం మనలేదని కేరళ యస్. యస్. పి. శాసనసభ్యుడు నాయకులు శ్రీ శివరామధారతి నేడిక్కడ జోస్యం చెప్పారు.

కమ్యూనిస్టు, కాంగ్రెసు కలయిక 'పెళ్ళి వంటిది పెళ్ళి' లాంటిదని అనుకుంటున్నారు. కాంగ్రెసులో ఇక మూడు భవిష్యత్తులో పెద్దపార్టీ వైఖరి పెరిగి సంఘటన ప్రజ్ఞలను పోతుందని అయన ఊహించారు.

## మాచ్చిస్టుగూండాలచే ఆర్. యస్. పి. కార్యకర్తదారుణహత్య

ఆలెప్పీ, సెప్టెంబర్ 28

పట్టణాడ్‌లోని పంపాకూడంలో నిన్న 40 సంవత్సరాల ఆర్. యస్. పి. కార్యకర్త శ్రీ వాసును మార్క్సిస్టు గూండాలు హత్యచేశారు.

శ్రీ వాసుపై 7 గురు మార్క్సిస్టులు మద్దతుదారు కత్తులు, బాకులతో దాడిచేసి శరీరమంతటా 20 కి పైగా పోట్లు పొడిచారు. ఇక్కడ ఒక మార్క్సిస్టుపార్టీ కార్యకర్తకు గాయాలు తగిలిన కేసు లోని ముగ్గురు నిందితులలో శ్రీ వాసు ఒకరు. ఈ ఘటనకు ప్రతీకారంగా మార్క్సిస్టులు ఈ ఘాతుకానికి ఒడిగట్టినట్లు తెలుస్తుంది.

నిన్న శ్రీ వాసు 'మతోం' సందర్భంగా సంబంధంగా పొరుగిండ్లో భోజనానికి వెళ్ళాడు. లోపల భోజనం చేస్తుండగా సాయుధ దుండగులు అయనను బయటికి ఈడ్చుకొచ్చి కత్తులతో పొడిచి చంపారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

# నక్సలైట్లను కాల్చి చంపే దురాగతం

## రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి వర్గం ఖండన

హైదరాబాదు, సెప్టెంబరు 29

"నక్సలైట్లను అమానుషంగా కాల్చి పారేసే విధానానికి పోలీసులు ఇంకా స్వస్తి చెప్పకపోవడం విచారకరమైన విషయం" అని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుసమితి కార్యదర్శివర్గం ఒక ప్రకటనలో తీవ్రంగా విరసించింది.

ఆ ప్రకటనలో ఇంకా ఇలా పేర్కొన్నారు:

నక్సలైట్లను అమానుషంగా కాల్చివేసే విధానాన్ని పోలీసులు విడనాడక పోవడం శోచనీయం, ఆశ్చర్యకరమైనదీ. శ్రీయుతులు బిక్కిరి రాయుడు, దాసరి కోటేశ్వరరావు, అంజిరెడ్డిలను బంగోలు జిల్లా ఎర్రగొండపాలెం వద్ద గన్నేపల్లి దేవదూరాలో అరెస్టుచేసి, పట్టుకొని గస్తీపోలీసు తేలుకుట్టి లోజాసులాలు దర్యాప్తులో తరలించారు. అతనిపై ఈ తీవ్రమైన నేరం 10 వ తేదీ పోలీసులు నమోదు చేశారు.

ఇలాంటి సమాధానమే పదిహేనుగురు తుండి కొంతకాలం క్రితం తెలియజేయబడింది. ఈ విధంగా దండనం అనేది పూర్తిగా సాగుతూనే ఉంది. పోలీసులు సూటిగా నాలుగు పొట్టలోనే కాల్చడం ఘోరమైన కక్షసాధింపే అవుతుంది.

ఈ అరెస్టులు నక్సలైట్లను కాల్చివేసే దానికి గాకపోతే వారిని తమవారిని పట్టుకుని నారని కాల్చివేయడానికే పోలీసులు అడవులను తిరిగి తమ కర్యాలంటే ఎవరూ నమ్మరు.

ఈవిధంగా కాల్చివేయడం అనేది దారుణమైన ఘోరమైన విషయం. ప్రజాస్వామ్యానికి ఇది అత్యంత హానికరం అవుతున్నది.

ఆంధ్రప్రదేశ్ నిర్మాణమైన నిన్నటి రోజు పోలీసులకే ఎందరో యువజనులు తమను తాము రక్షించుకునేందుకు తిరిగి అరణ్యాలకు వెళుతున్నారు.

వారు పట్టుబడి అరెస్టయితే వారిని కాల్చి మారెయ్యడం అన్నవారిని తుడుగుతూన్నది. ఇది మానవతావాద దృష్టిని మహాపరాధం. అంతేగాక ఇది రాజకీయపరమైనది, దానివల్ల నక్సలైట్ల రాజకీయ అవగాహనలో వస్తున్న మార్పును రానివ్వనందువలన. పరిస్థితి మరింత గడ్డు పరిస్థితానికి దారి తీస్తుంది.

అరెస్టయిన నక్సలైట్లను రాజకీయ పద్ధతిలో పరిగణించవలసిన వారి చేతులను బేడీలు వేసి, సంకెళ్ళు తగిలించడం చాలా ఆందోళన కరమైన విషయం. పోలీసుల ఈ అన్యాయం యొక్క తీవ్రతను వారి ఈ యువకులను అరెస్టులో చూపడం. జైళ్ళలో అవమానాలనుండి చైతన్యవంతమైన ప్రజల ఉద్యోగులు లేని తమ అభిప్రాయాలను ప్రకటించడం ద్వారా ఈ యువకులను రక్షించాల్సిఉంది" అనికార్యదర్శివర్గం ప్రకటనలో విజ్ఞప్తిచేసింది.

## పంచదార పరిశ్రమపై త్రైపాక్షిక సమావేశం

హైదరాబాద్, సెప్టెంబరు 29

పంచదార వేతన ద్వితీయ సంఘం సిఫారసులు అమలును గురించి చర్చించేందుకు పంచదార మిల్లుల యజమానులు, కార్మికుల, ప్రభుత్వ ప్రతినిధుల త్రైపాక్షిక సమావేశం అక్టోబరు 17 నుండి 19 వరకు జరుగుతుంది.

ఏపుణతలేని సీజనల్ కార్మికులకు రిజిస్టరు అంటే అమ్మెస్తు చెల్లించే విషయాన్ని బట్టి ఈ సమావేశం చర్చిస్తుంది.

ఈ సందర్భంగా అక్టోబరు 17 ఉదయం కార్మిక ప్రతినిధుల సమావేశాన్ని ఏర్పాటు చేయటం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ పంచదార కార్మికుల సమాఖ్య ఉపాధ్యక్షులు శ్రీ భావనారి తెలియజేశారు.

పంచదార కార్మికులకు విశ్వంద వీరోచిత పోరాన్ని ప్రవేశపెట్టాలని, వేతన సంఘ సిఫారసులు పట్ల బద్ధంగా అమలు పరచాలని సెంట్రల్ కార్మిక మంత్రిని శ్రీ భావనారి ఢిల్లీలో కలుసుకొని కోరారు.

## కేంద్ర మంత్రులకు మెమొరాండం

ఆంధ్రప్రదేశ్ చెరకు ఉత్పత్తిదారుల అసోసియేషన్ ప్రతినిధి వర్గం ఈ నెల 28 న కేంద్ర ఆహార వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్, ఆహారశాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. పి. షిండేలు కలుసుకొని ఒక మెమొరాండాన్ని అందజేసింది.

అఖిల భారత చెరకు అభివృద్ధి సుంకపు సిఫారసు మేరకు 1970-71 సీజన్ టన్నుకు చెరకు కనీస ధర రు. 100 నిర్ణయించాలని మెమొరాండంలో ప్రతినిధి వర్గం రిమాండ్ చేసింది.

దక్షిణ మండలంలో చెరకు కనీస ధరను తక్కువగాను, ఉత్తరమండలంలో చెరకు కనీస ధరను ఎక్కువగాను ప్రాంతీయ ప్రాతిపదికపై నిర్ణయించాలని అఖిల భారత పంచదార మిల్లుల యజమానుల సంఘం అధ్యక్షులు చేసిన అసమంజసమైన సూచనను మెమొరాండంలో విమర్శించింది. ఈ సూచనను ప్రభుత్వం ఆమోదించలేదని శ్రీ భావనారి తెలియజేశారు.

చెరకు ఉత్పత్తి పెంచుటకు క్రమంగా ధరను పెర్గించేందుకు చెల్లించదగినట్లయితే జరిపాలా విధించేందుకు వీలుగా పంచదార కంట్రోలు పుస్తకాలను సవరించాలని అయన కోరారు.

మెమొరాండంలోని విషయాలను సానుభూతితో పరిశీలించగలమని మంత్రులు ప్రతినిధివర్గానికి హామీయిచ్చినట్లు తెలుస్తున్నది.

## గుత్తపెట్టుబడిదారీ వ్యతిరేక ప్రదర్శనలు

### హైదరాబాద్‌లో అక్టోబరు 1 న

హైదరాబాద్, సెప్టెంబరు 29

హైద్రాబాద్ యువజన సమాఖ్య విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యాన హైద్రాబాద్‌లో అక్టోబరు 1 వ తేదీ గుత్త పెట్టుబడిదారీ వ్యతిరేక ప్రదర్శన జరుగుతుంది.

హుసాయిన్ సాగర్ నీటి సంస్థ అయిన సర్వీస్ సెక్టర్ మిల్స్ ఆఫీసు ఎదుట ఆ రాత్రి నిజాంద్రాబాద్‌లోని సుంగారిదా ఇండస్ట్రీస్ కార్యాలయం ఎదుట యీ ప్రదర్శనలు జరుగుతాయని హైద్రాబాద్ యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. పుల్లారెడ్డి ప్రకటించారు.

"గుత్త సంస్థలను జాతీయం చేయాలని" యీ గుత్తాధిపతులు ఆక్రమించిన భూములను పేదలకు పంచాలని, దగాకోరులు బడాబాబులు అయిన యీ గుత్త పెట్టుబడులపైన క్రిమినల్ దర్యాప్తు తీసుకోవాలని వీరు డిమాండ్ చేస్తున్నారు.

# నాజర్ మృతికి అశ్రుతర్పణ

(1 వ పేజీ తరువాయి)

తన పర్యటనంతా దారవోశారని పేర్కొన్నారు.

## గురువారం అంత్యక్రియలు

భారత కాలమానం ప్రకారం గురువారం మధ్యాహ్నం 1-30 గంటలకు నాజర్ భౌతిక కాయానికి అంత్యక్రియలు జరుగుతాయని మధ్యప్రాచ్య వార్తా సంస్థ ఎమిటించింది.

## తాత్కాలిక అధ్యక్షుడుగా అన్వర్ సాదత్

ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్ష బాధ్యతలను తాత్కాలికంగా ఉపాధ్యక్షుడు అన్వర్ ఎల్. సాదత్ నిర్వహిస్తారని జాతీయ శాసన సభ చైర్మన్ అలీబ్ షౌకరీ ప్రకటించారు.

60 రోజుల్లోగా అధ్యక్ష పదవికి ఎన్నికలు జరుగుతాయి.

## 40 రోజులు సంతాపం

ఐక్య అరబ్ రిపబ్లిక్ 40 రోజుల పాటు సంతాపాన్ని పాటిస్తుంది నాజర్ భౌతిక కాయాన్ని ఆయన గృహంనుండి కుబేక్ రిపబ్లిక్ భవనానికి తరలించారు. అంత్యక్రియలు జరిగేవరకూ నాజర్ భౌతికకాయం ఈ భవనంలో వుంటుంది.

సైనికులుగా, అధ్యక్షులుగా దాదాపు రెండు దశాబ్దాలపాటు అరబ్ వ్యవహారాలన్నింటినీ ప్రభావితం చేసిన నాజర్ లేని అరబ్ రిపబ్లిక్‌నుగానీ, అరబ్ ప్రపంచాన్నిగానీ, అరబ్ ప్రజానీకంగానీ మధ్య తరగతి వర్గాలు ఊహించలేక పోతున్నారు.

నాజర్ మరణ వార్తను నమ్మలేక నాజర్ పేషను వదే వదే ఉద్ఘరిస్తూ వేలాది మంది యువకులు కైరోవీధులలో పచ్చుతిన్న వారిలా తిరగసాగారు. ఈ వార్తను విన్న అసంఖ్యాక ప్రజానీకం కంటికి కడివెడుగా రోదిస్తూ, బట్టు పీకుకుంటూ ఇండ్లకు వెళ్ళారు.

మూడు సంవత్సరాల క్రితం ఇజ్రాయిల్‌తో జరిగిన 6 రోజుల యుద్ధంలో అరబ్ ప్రపంచం పరాజయాన్ని పొందినందుకు బాధతో, నాజర్ తన పదవినుండి వైదొలగి దానికి సిద్ధమైనప్పుడు మాత్రమే ఇంత పెద్ద ఎత్తున ప్రజానీకం కైరో వీధులలో ప్రదర్శనలు జరిపి, నాజర్‌ను తన పదవికి రాజీనామా చేయకుండా నిరమించ చేశారు.

అయనలో తమ విశ్వాసాన్ని ప్రకటించారు.

## జీవిత చరిత్ర

అరబ్ ప్రపంచానికి మహానేతగా, అరబ్ విప్లవానికి ఎనలేనిమార్గదర్శకుడుగా ధైర్య సాహసాలకు ప్రతీకగా, అరబ్ దేశాల ఐక్యతా దిక్సూచిగా భాసించబడిన శ్రీగమాల్ అబ్దుల్ నాజర్ 1918 జనవరి 15 వ తేదీన ఒక సామాన్య పోస్టల్ కార్మికుని కుమారుడుగా జన్మించాడు. సాధారణ పోస్టల్ కార్మికుడి కుటుంబంలో జన్మించినందున కైరోలోని సైనిక అకాడమీలో ప్రవేశం లభించడం నాజర్‌కు దక్కకపోయింది.

న్యాయ పాఠశాలలో ఒక సంవత్సరం విద్యాభ్యాసంగావించి, చివరకు 1937 లో నాజర్ సైనిక అకాడమీలో ప్రవేశంపొందాడు. సైనిక అకాడమీలో పట్టభద్రుడై పూర్తిచేసిన పోరాటంలో రెండవ లెఫ్టినెంట్‌గా బయటకు, తదనంతరం 1948 లో ఇజ్రాయిల్‌తో జరిగిన పాలస్తీనా యుద్ధంలో పాల్గొన్నాడు.

## 1952 తిరుగుబాటు

విప్లవకారుడుగా సైనిక జీవితం ప్రారంభించిన నాజర్ 1952 లో అంతర్జాతీయ దృష్టి నాకర్షించాడు. 1952 లో ఈజిప్టులో జరిగిన తొలి తిరుగుబాటు ఫరూక్ రాజును పదవి భ్రష్టుడ్జేసి, జనరల్ మహమ్మద్ నగీబ్‌ను అధికారంలోకి తెచ్చింది. ఈ తిరుగుబాటు నాజర్ నాయకత్వాన నడిచింది.

నగీబ్ ప్రభుత్వంలో సమవాయిగా, దేశీయాంగ మంత్రిగా ఆయన 1954 వరకూ పనిచేశాడు ఈ కాలంలో నగీబ్ కేవలం నామమాత్రపు అధికారంలో వున్నాడు. 1954 లో అలెగ్జాండ్రియాలో ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తున్న నాజర్‌పై హత్యాప్రయత్నం జరిగింది. పాంతరుడు నాలుగు తూటాలు తూలాలను ప్రేల్చాడు నాజర్ వెంటనేవారిని మృత్యువుకు తప్పించుకున్నాడు.

1954 నవంబరు 4 వ తేదీన జనరల్ నగీబ్ పదవీచ్యుతుడైనాడు. అనాటికి ప్రభుత్వాధినేతకై ప్రతిపక్షం వున్న ముస్లిం బ్రదర్ హుడ్‌పై వచ్చిన కొన్ని ఆరోపణల మూలంగా నగీబ్ తొలగింపబడినాడు. అప్పటినుండి నాజర్ దేశాధ్యక్ష బాధ్యతలను నిర్వర్తిస్తున్నప్పటికీ అధ్యక్ష పదవి మాత్రం ఖాళీగా వుండిపోయింది.

## ప్రపంచ పర్యటన

1955 లో ఇండోనేషియాలోని బాండుంగ్‌లో జరిగిన ఆఫ్రో - ఆసియా మహాసభకు నాజర్ హాజరైనాడు. మత్తా యాత్రను ముగించి యిస్తే ఆయన ఈజిప్టువారి విశేషాలను వెల్లడించారు. సాధారణ పోస్టల్ కార్మికుడి కుటుంబంలో జన్మించినందున కైరోలోని సైనిక అకాడమీలో ప్రవేశం లభించడం నాజర్‌కు దక్కకపోయింది.

న్యాయ పాఠశాలలో ఒక సంవత్సరం విద్యాభ్యాసంగావించి, చివరకు 1937 లో నాజర్ సైనిక అకాడమీలో ప్రవేశంపొందినాడు. సైనిక అకాడమీలో పట్టభద్రుడై పూర్తిచేసిన పోరాటంలో రెండవ లెఫ్టినెంట్‌గా బయటకు, తదనంతరం 1948 లో ఇజ్రాయిల్‌తో జరిగిన పాలస్తీనా యుద్ధంలో పాల్గొన్నాడు.

## 1952 తిరుగుబాటు

విప్లవకారుడుగా సైనిక జీవితం ప్రారంభించిన నాజర్ 1952 లో అంతర్జాతీయ దృష్టి నాకర్షించాడు. 1952 లో ఈజిప్టులో జరిగిన తొలి తిరుగుబాటు ఫరూక్ రాజును పదవి భ్రష్టుడ్జేసి, జనరల్ మహమ్మద్ నగీబ్‌ను అధికారంలోకి తెచ్చింది. ఈ తిరుగుబాటు నాజర్ నాయకత్వాన నడిచింది.

నగీబ్ ప్రభుత్వంలో సమవాయిగా, దేశీయాంగ మంత్రిగా ఆయన 1954 వరకూ పనిచేశాడు ఈ కాలంలో నగీబ్ కేవలం నామమాత్రపు అధికారంలో వున్నాడు. 1954 లో అలెగ్జాండ్రియాలో ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తున్న నాజర్‌పై హత్యాప్రయత్నం జరిగింది. పాంతరుడు నాలుగు తూటాలు తూలాలను ప్రేల్చాడు నాజర్ వెంటనేవారిని మృత్యువుకు తప్పించుకున్నాడు.

1954 నవంబరు 4 వ తేదీన జనరల్ నగీబ్ పదవీచ్యుతుడైనాడు. అనాటికి ప్రభుత్వాధినేతకై ప్రతిపక్షం వున్న ముస్లిం బ్రదర్ హుడ్‌పై వచ్చిన కొన్ని ఆరోపణల మూలంగా నగీబ్ తొలగింపబడినాడు. అప్పటినుండి నాజర్ దేశాధ్యక్ష బాధ్యతలను నిర్వర్తిస్తున్నప్పటికీ అధ్యక్ష పదవి మాత్రం ఖాళీగా వుండిపోయింది.

## ప్రపంచ పర్యటన

1955 లో ఇండోనేషియాలోని బాండుంగ్‌లో జరిగిన ఆఫ్రో - ఆసియా మహాసభకు నాజర్ హాజరైనాడు. మత్తా యాత్రను ముగించి యిస్తే ఆయన ఈజిప్టువారి విశేషాలను వెల్లడించారు. సాధారణ పోస్టల్ కార్మికుడి కుటుంబంలో జన్మించినందున కైరోలోని సైనిక అకాడమీలో ప్రవేశం లభించడం నాజర్‌కు దక్కకపోయింది.

న్యాయ

# గాంధీ ఖైదీలకు భోజనం పెట్టనిస్థితి

## — తిరువూరులో

తిరువూరు, సెప్టెంబరు 29

తిరువూరు తాలూకా నర్సాపురం, చిన్నం పేటకు చెందిన 21 మంది ఆటవీ బంజరు ఆక్రమణదారులను అరెస్టుచేసి ఈనెల 22వ తేదీ సాయంత్రం తిరువూరు మున్సిఫ్ మేజిస్ట్రేట్‌వద్ద హాజరు పర్చారు. మధ్యాహ్నం ఉదయం 8 గంటలకు హాజరు పర్చమని ఆయన కోరితే - ఆ ప్రకారం మధ్యాహ్నం హాజరు పర్చారు. 11 గంటలకల్లా కోర్టును హాజరుపర్చమని కోరినందున తిరిగి 11గంటలకు కోర్టుకు హాజరు పర్చడం జరిగింది. మధ్యాహ్నం 2½ గంటలకు ఈనెల 1వ తేదీ వరకు రిమాండ్ ఉత్తర్వువేయడం జరిగింది. అంతే అరెస్టు చేసిన వారికి భోజనం బిల్లును ఆమోదించలేనిదిగా దాఖలు చేయబడిన పిటీషనును మేజిస్ట్రేట్ తోసి పుచ్చారు.

తత్ఫలితంగా రిమాండ్ ఖైదీలను జైలు సూపర్నెంటు బంగాళాకు తీసుకుపోగా - సూపర్నెంటు పూర్తి లేనందున సాయంత్రం వరకు వేచి ఉండాల్సివచ్చింది. తిరిగి అయిన వచ్చిన తర్వాత సూపర్నెంటును భోజనం ఏర్పాటుచేయమని కోరితే భోజనం గడువు దాటిపోయినందున తనకు అవకాశం లేదని ఆయన త్రోసిపుచ్చారు.

ఈ విధంగా పోలీసువారు దినమంతా వీరిదగ్గరకూ, వారి దగ్గరకూ త్రిప్పుతూ రిమాండ్ ఖైదీలకు అన్నంలేకుండా చేశారు. అర్ధరాత్రి భోజనం లేకుండానే తిరువూరు సబ్‌జైలులో బంధించారు.

ఈ విధంగా ప్రభుత్వాధికారుల కనీసం మానవతయినైనా లేకుండా ఎవరికి వాడు, ఖైదీల భోజనం విషయం పట్టించుకోకుండా త్రోసి పుచ్చటం అన్యాయం. ఈలాంటి పరిపాలనపై అధికారులు సమగ్ర వివరణ జరిపించాల్సిన అవశ్యకత వుంది.

## చిత్తూరు జిల్లాలో ఆటవీబంజర్లు లేవన్న రాష్ట్రమంత్రి ప్రకటన

### జిల్లా కాంగ్రెసు సంఘం ఆశ్చర్యం

తిరుపతి, సెప్టెంబరు 28

[illegible] జిల్లాలో పేదలకు వందలాది ఎకరాలు లేవని రాష్ట్ర ఆటవీ [illegible] అధికారులు జిల్లాకాంగ్రెసు సమావేశం ఆశ్చర్యాన్ని ప్రకటించింది.

ఈ సమావేశం ఈనెల 21 వ తేదీ తిరుపతిలో జరిగింది. మంత్రి శ్రీ తిమ్మారెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించారు.

వ్యవసాయ యోగ్యమైన ఆటవీ బంజరును వెంటనే భూమి లేని పేదలకు పంచవలసినదిగా ప్రభుత్వాన్ని యీ సమావేశం కోరింది.

దక్షిణాది రాష్ట్రాలన్నింటికీ కలిసి ఒకే అహార జోన్ ఏర్పాటు చేయవలసినదిగా మరో తీర్మానంలో కోరారు.

శ్రీనూతి రాధాకృష్ణయ్య ప్రసంగిస్తూ బ్యాంకులు అనుకున్నంతగా ప్రజలకు సహాయం చేయటం లేదని అన్నారు. కళ్యాణి రిజర్వాయర్ స్కీము త్వరగా అమలు జరుగునున్నట్లు జిల్లా కాంగ్రెసు సంఘం చూడాల్సినదిగా శ్రీ వి. యస్. గురవారెడ్డి అన్నారు.

రేణుగుంటవద్ద పందదార ఫ్యాక్టరీ నిర్మించినయెడల పాలినంత చెరుకు సప్లయి వుండదని కేంద్రప్రభుత్వంచే నియమింపబడిన కమిటీ అభిప్రాయాన్ని సమావేశం ఖండించింది. కావలసినంత చెరకుసప్లయి కాదనుకుంటే ఆ తీర్మానంతో తెలిపారు. వెంటనే పందదార ఫ్యాక్టరీ నిర్మాణం జరగాలని అభ్యర్థించారు.

## పుల్లరిపాళెం అటవీ బంజరు విషయంలో ఫారెస్టువారి అక్రమం

వేటపాళెం, సెప్టెంబరు 25

చీరాల తాలూకా పుల్లరిపాళెంలో అటవీ బంజరు 108 ఎకరాలను గత మాసంలో పేదలు ఆక్రమించారు. ఈ సందర్భంలో 37 మంది జైలుకు పంపబడ్డారు. ఈ భూముల విషయమై అంతకుముందు కలెక్టర్‌కు మహజరు ఇవ్వబడింది.

దానిపై సెప్టెంబరు 18 వ తేదీ కలెక్టర్ ఏ. ఎ. మరియు జిల్లా ఫారెస్టు ఆఫీసర్ సంయుక్తంగా పరిశీలన చేశారు. ఈ భూమిని అడవి నుండి తొలగించమని రైతులతో రాదు. కాని ఫారెస్టు శాఖవారు మాత్రం మొండిగా నిరాకరించారు.

అయితే ఈ పరిశీలనలో మరొక విషయం బయటపడింది. అసలు ఈ భూమి నోటిఫికేషన్ జరగలేదని తేలింది. అనగా రిజర్వు ఫారెస్టు కాదన్నమాట. పేదలు ఆక్రమించిన దరిమిలా నోటిఫై చేయమని అడిగిన వ్యక్తులు ఈ గుట్టు బయటపడింది.

ఇది లాలా వుండగా ఈ భూమిలో మొక్కలు నాటాలని ఫారెస్టువారు ఆలోచిస్తూ వుంది. నోటిఫికేషన్ లేకుండా మొక్కలు నాటడానికి కలెక్టర్ పి. ఎ. ప్రజలముందే ఫారెస్టుశాఖవారికి చెప్పారు. పేదలు చాలమంది అర్జీలు యిచ్చారు. 37 మంది జైలులో వున్నారనికూడా చెప్పుకున్నారు.

## భూ ఆక్రమణలపై ప్రచారం

### నిర్మల్ తాలూకాలో

నిర్మల్, సెప్టెంబరు 29

ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ తాలూకా చింతలబొంద గ్రామంలో కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన సెప్టెంబరు మొదటి వారంలో బహిరంగసభ జరిగింది. శ్రీ దాకలి ఎల్లయ్య సభకు అధ్యక్షత వహించారు. శ్రీ యస్. లింగం దేశంలో జరుగుతున్న భూ ఆక్రమణ పోరాటం గురించి వివరించారు. ఈ సభలో యింకా శ్రీ యస్. యస్. రెడ్డి (తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి) ప్రసంగించారు.

సాక్ష్యం మివ్వదలచిన వారు అవసరమను కొంటే తత్సంబంధమైన కాగితాలు రికార్డులతో సహా నెలకు కమిటి ముందుకు రావచ్చును.

## సెలక్టు కమిటీ పర్యటన వాయిదా

అక్టోబరు 1 నుండి 4 వరకు నిర్వహించు, రామగుండం, కరీంనగర్, వరంగల్, కొత్తగూడెం, ఖమ్మంలో జరగవలసిన సెలక్టు కమిటీ పర్యటన వాయిదా పడింది.

## తిరుపతిలో సాక్ష్యం సేకరణ

తిరుపతి, సెప్టెంబరు 29

ప్రదేశ్ పారిశ్రామిక సంబంధాల కమిషన్ బిల్లుపై జాయింట్ సెలక్టు కమిటీ సమావేశం శాసనసభ భవనాలలో ఈ గదిలో అక్టోబరు 1 వ తేదీ నుండి జరుగుతుంది.

ఈ సమావేశం అక్టోబరు 1 వ తేదీ ఉదయం 10½ గంటల నుండి 1½ వరకు, 3 వ తేదీన సాయంత్రం 3 గంటలకు, 6 వ తేదీన ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు, 4 గంటల నుండి 8 గంటల వరకు, 6 వ తేదీన ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు కొనసాగుతుంది.

ఈ సమావేశంలో బిల్లుపై సంస్థల, లేదా వ్యక్తుల ప్రతినిధుల నుండి వ్రాత పూర్వకమైన, మౌఖికపూర్వకమైన సాక్ష్యాలు సేకరిస్తారు.

సాక్ష్య మివ్వదలచిన వారు అవసరమను కొంటే తత్సంబంధమైన కాగితాలు రికార్డులతో సహా సెలక్టు కమిటి ముందుకు రావచ్చును.

## సెలక్టు కమిటీ పర్యటన వాయిదా

అక్టోబరు 1 నుండి 4 వరకు నిర్వహించు, రామగుండం, కరీంనగర్, వరంగల్, కొత్తగూడెం, ఖమ్మంలో జరగవలసిన సెలక్టు కమిటీ పర్యటన వాయిదా పడింది.

## తిరుపతిలో సాక్ష్యం సేకరణ

తిరుపతి, సెప్టెంబరు 29

ప్రదేశ్ పారిశ్రామిక సంబంధాల కమిషన్ బిల్లు జాయింట్ సెలక్ట్ కమిటి సాక్ష్య సేకరణకు ఇటీవల తిరుపతి వచ్చింది.

ఈ సందర్భంలో వివిధ కార్మికసంఘ నాయకులనుంచి సాక్ష్యాలను సేకరించింది. శ్రీ వెంకటాచలపతి కాటన్ మిల్లు కార్మిక సంఘాధ్యక్షులు శ్రీ కె. కృష్ణారెడ్డి, రాయలసీమ జిల్లాల సినిమా ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు శ్రీ ఆర్. ఆనంద యు. టి. టి. డి. హాట్ రోడ్డు కార్ ఆపరేటిన్ స్టాఫ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీపి. నాగులు, దేవస్థానంలోనికి పనిచేసే పురవాలక సంఘంవారిచుట్టు పనివారల సంఘాధ్యక్షులు శ్రీ జ. జానాన్నాథం చిత్తూరు పళ్ళెర్ ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు, కార్యదర్శులు శ్రీ మురళీ బాలకృష్ణ, చిత్తూరు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యూనియన్ తరపున శ్రీ శ్రీనివాసులు సాక్ష్యాలు ఇచ్చినవారిలో గలరు.

కార్మికులకు అన్యాయం జరిగినపుడు సమ్మె చేయుహక్కు తప్పక వుండాలని, ఒక పక్క కుయుక్తులతో కార్మికులకు జీతాలలో వ్యత్యాసం పురడగలదని, అత్యవసర పరిస్థితి పేరుతో దొంగ కార్మికులను యజమానులే నియమించగలరని, రహస్య ఓటింగ్ ద్వారా ప్రాతినిధ్యపు సమస్య తేల్చాలని, ఫ్యాక్టరీల్లో లేబర్ వెల్‌ఫేర్ ఆఫీసును ఏర్పాటుచేయమని నియమించాలని, కార్మికులు, యజమానుల తగాదాల్లో పోలీసు జోక్యం తగ్గించాలని మరియు సమ సాక్ష్యం లభించునట్లు చేయాలని, ప్రస్తుతం వున్న బిల్లులోని కార్మిక వ్యతిరేక అంశాలు చాలా వున్నందున వాటి నన్నింటిని సవరించాలని సూచించారు.

ఈ సమావేశము కార్మిక మంత్రి శ్రీ టి. సంజీవరెడ్డి అధ్యక్షస్థానంలో వున్నారు.

## శాసనసభ హక్కుల కమిటీ సమావేశం

### అక్టోబరు 20 వ తేదీన

హైదరాబాద్, సెప్టెంబరు 28

శాసనసభ హక్కుల కమిటీ సమావేశం అక్టోబరు 20 వ తేదీ సాయంత్రం 3 గంటలకు కమిటీ రూమ్‌లో జరుగుతుంది.

## పారిశ్రామికసంబంధాల కమిషన్ బిల్లుపై

### సెలక్టు కమిటీ సమావేశం

హైదరాబాద్, సెప్టెంబరు 25

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక సంబంధాల కమిషన్ బిల్లుపై జాయింట్ సెలక్టు కమిటీ సమావేశం శాసనసభ భవనాలలోని కమిటీ గదిలో అక్టోబరు 1 వ తేదీ నుండి జరుగుతుంది.

ఈ సమావేశం అక్టోబరు 1 వ తేదీ ఉదయం 10½ గంటల నుండి 1½ వరకు, 3 వ తేదీన సాయంత్రం 3 గంటలకు, 6 వ తేదీన ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు, 4 గంటల నుండి 8 గంటల వరకు, 6 వ తేదీన ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు కొనసాగుతుంది.

ఈ సమావేశంలో బిల్లుపై సంస్థల, లేదా వ్యక్తుల ప్రతినిధుల నుండి వ్రాత పూర్వకమైన, మౌఖికపూర్వకమైన సాక్ష్యాలు సేకరిస్తారు.

సాక్ష్య మివ్వదలచిన వారు అవసరమనుకొంటే తత్సంబంధమైన కాగితాలు రికార్డులతో సహా సెలక్టు కమిటి ముందుకు రావచ్చును.

## సెలక్టు కమిటీ పర్యటన వాయిదా

అక్టోబరు 1 నుండి 4 వరకు నిర్వహించు, రామగుండం, కరీంనగర్, వరంగల్, కొత్తగూడెం, ఖమ్మంలో జరగవలసిన సెలక్టు కమిటీ పర్యటన వాయిదా పడింది.

## తిరుపతిలో సాక్ష్యం సేకరణ

తిరుపతి, సెప్టెంబరు 29

ప్రదేశ్ పారిశ్రామిక సంబంధాల కమిషన్ బిల్లు జాయింట్ సెలక్ట్ కమిటి సాక్ష్య సేకరణకు ఇటీవల తిరుపతి వచ్చింది.

ఈ సందర్భంలో వివిధ కార్మికసంఘ నాయకులనుంచి సాక్ష్యాలను సేకరించింది. శ్రీ వెంకటాచలపతి కాటన్ మిల్లు కార్మిక సంఘాధ్యక్షులు శ్రీ కె. కృష్ణారెడ్డి, రాయలసీమ జిల్లాల సినిమా ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు శ్రీ ఆర్. ఆనంద యు. టి. టి. డి. హాట్ రోడ్డు కార్ ఆపరేటిన్ స్టాఫ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీపి. నాగులు, దేవస్థానంలోనికి పనిచేసే పురవాలక సంఘంవారిచుట్టు పనివారల సంఘాధ్యక్షులు శ్రీ జ. జానాన్నాథం చిత్తూరు పళ్ళెర్ ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు, కార్యదర్శులు శ్రీ మురళీ బాలకృష్ణ, చిత్తూరు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యూనియన్ తరపున శ్రీ శ్రీనివాసులు సాక్ష్యాలు ఇచ్చినవారిలో గలరు.

కార్మికులకు అన్యాయం జరిగినపుడు సమ్మె చేయుహక్కు తప్పక వుండాలని, ఒక పక్క కుయుక్తులతో కార్మికులకు జీతాలలో వ్యత్యాసం పురడగలదని, అత్యవసర పరిస్థితి పేరుతో దొంగ కార్మికులను యజమానులే నియమించగలరని, రహస్య ఓటింగ్ ద్వారా ప్రాతినిధ్యపు సమస్య తేల్చాలని, ఫ్యాక్టరీల్లో లేబర్ వెల్‌ఫేర్ ఆఫీసును ఏర్పాటుచేయమని నియమించాలని, కార్మికుల, యజమానుల తగాదాల్లో పోలీసు జోక్యం తగ్గించాలని మరియు సమ సాక్ష్యం లభించునట్లు చేయాలని, ప్రస్తుతం వున్న బిల్లులోని కార్మిక వ్యతిరేక అంశాలు చాలా వున్నందున వాటి నన్నింటిని సవరించాలని సూచించారు.

ఈ సమావేశము కార్మిక మంత్రి శ్రీ టి. సంజీవరెడ్డి అధ్యక్షస్థానంలో వున్నారు.

## పోర్చుగల్ వలసలను వదలదట!

లిస్బన్, సెప్టెంబరు 28

పోర్చుగల్ ప్రభుత్వం విదేశాలలోని తన వలస భూభాగాలను వదలబోదని, వీటిని కాపాడుకొని తీరుతుందని పోర్చుగల్ ప్రధాని డా. మార్సెల్లో సీటాన్ నేడిక్కడ చెప్పారు.

ప్రధానిగా అధికారం స్వీకరించిన ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా డా. సీటాన్ ప్రసంగిస్తూ "విదేశాలలోని పోర్చుగీసు వలస భూభాగాలను సంరక్షించుకొని తీరతాం. ఎందుకంటే అ ప్రాంతాలలోని అక్షరాలా పోర్చుగీసు, శ్వేత జాతి, రంగుకాని ప్రజలను పోర్చుగల్‌వల్ల విశ్వాసం వుంది. వారు మన సహకారం క్రింద జీవించాలని భావిస్తున్నారు" అని అన్నాడు.

అంగోలా, మొజాంబిక్, పోర్చుగీసుగినీ ప్రాంతంలోని గెరిల్లాలు చెప్పుతున్న విధేయ సహాయం అందకుండా పోతున్నప్పటికీ వారిని ఎన్నడో తుడిచి పెట్టి వుంటేవాళ్ళమని ఆయన అన్నాడు.

పోర్చుగల్ తన వలస భూ భాగాల సంరక్షణను తన స్వీయ బలంపైనే ఆధారపడిందనీ, నాటో సాయమినుండిగానీ, తదితర కూటములనుండిగానీ పోర్చుగల్‌కు తోడ్పాటును అందలేదనీ ఆయన అన్నాడు.

## పెట్టుబడిదారీ విధానం దుష్ఫలితాలు

### శ్రీ మొహతాసేన్ ప్రసంగం

హైదరాబాద్, సెప్టెంబరు 28

భారతదేశంలో గత రెండు దశాబ్దాలుగా అధికారవర్గం అవలంబిస్తూ వచ్చిన పెట్టుబడిదారీ విధానం పరిణామ దేశానికి ప్రమాదకరమైన గుత్త పెట్టుబడిదారీ కుటుంబాలు ఉత్పన్నమయ్యాయని శ్రీ మొహతాసేన్ నేడిక్కడ చెప్పారు.

మార్క్సిస్టు ఎడ్యుకేషన్, హైదరాబాద్ యూత్ ఫెడరేషనల సంయుక్త ఆధ్వర్యాన ఏర్పాటు కాబడిన సదస్సులో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అభిప్రాయపడ్డారు.

హైదరాబాదు జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కె. యస్. మహేంద్ర ఆ సదస్సుకు అధ్యక్షత వహించారు.

దేశంలోని కొన్ని గుత్త పెట్టుబడిదారీ కుటుంబాలు మాత్రమే మొత్తం దేశ సంపదనంతా దిగ్మమింగిన విషయాన్ని గూర్చి శ్రీ మొహతాసేన్ తమ ప్రసంగంలో స్పష్టంగా వివరించారు.

ప్రస్తుతం దేశంలో మితవాద అభివృద్ధి నిరోధక శక్తులను, ప్రజా తంత్ర, సోషలిస్టు శక్తులను తీవ్రమైన పోరాటం జరుగుతున్నదనీ, గుత్త పెట్టుబడిదారులు ప్రభుత్వాన్ని పూర్తిగా తమ అదుపులో పెట్టుకొన్నారని చెప్పడం సరికాదనీ, ప్రభుత్వంపై వారి పలుకుబడి వున్నమాట నిజమే, అయినా ప్రభుత్వం వారి అదుపులో వుందనడం సరికాదని శ్రీ మొహతాసేన్ స్పష్టీకరించారు.

తర్వాత ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ మాజీ అధ్యక్షులు శ్రీ హనుమంతరావు ప్రసంగిస్తూ, దేశంలో పారిశ్రామికవేత్తలు సత్రికారంగంపై గుత్తాధిపత్యం కలిగివున్నారని తెలియజేశారు.

దేశంలోని మందుల ఉత్పత్తి రంగంపై పెట్టుబడిదారులు పూర్తి గుత్తాధిపత్యం వహిస్తున్నారని తర్వాత ప్రసంగించిన డాక్టర్ సరంగపాణి అన్నారు.

ఎలాంటి సమస్యలకోసం పోరాడుతుందో, మందుల కంపెనీలను జాతీయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## నూనె మిల్లులను జాతీయం చేయాలి

### గుజరాత్ కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గం డిమాండ్

బరోడా, సెప్టెంబరు 27

ప్రస్తుతం నూనె వ్యాపారంలో వున్న సంక్షోభాన్ని తొలగించేందుకు రాష్ట్రంలోని ధాన్య తైలాల మిల్లులను తక్షణం జాతీయం చేయాలని గుజరాత్ కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గం నేడు డిమాండు చేసింది.

ఈ డిమాండును అంగీకరించేటట్లు రాష్ట్రప్రభుత్వంమీద వత్తిడితేవడానికి అన్ని ప్రతిపక్షాల ఐక్యతా 'గుజరాత్ బంద్' నిర్వహించాలని నిన్న ఇక్కడ సమావేశమైన కార్యవర్గం అభ్యర్థించింది.

రేపటినుండి రాష్ట్ర మంతటా 'నూనె ఆందోళన వారం' పాటించాలని పార్టీ నిర్ణయం తీసుకుంది.

## ప్రధానిపై మార్క్స్ ఆరోపణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27

కమ్యూనిస్టుపార్టీ, మన్సింగ్ దర్యాలు ప్రోత్సాహమివ్వడం ద్వారా, స్వాతంత్ర్యం రాంతి, ప్రజాస్వామ్యాలను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ హరి కలుగచేస్తున్నారని సిండికేట్ నాయకులు శ్రీ మురార్జీ దేశాయి ఆరోపించారు.

కాంగ్రెస్ పార్టీలో చీలిక వచ్చిన సమయంలో ప్రధాని ఇందిరాగాంధీ తమ ప్రధాని పదవికి రాజీనామా యిచ్చి మరో పార్టీని ఏర్పాటు చేసి వుండవలసిందని సిండికేట్స్ ఫోరమ్ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఆయన అన్నారు.

తాను ఎప్పుడూ పెట్టుబడిదారులకు అనుకూలుడనుకోవడం శ్రీ మురార్జీ సమర్థించుకున్నారు.

## బ్యాంకు ఉద్యోగుల ఆనందోత్సాహాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28

తాము 12 రోజులుగా కొనసాగిస్తున్న సమ్మె జయప్రదమైనందర్భంగా, నేడిక్కడ పార్లమెంటు వీధిలోని నేషనల్ బ్యాంకు ఎదుట 2 వేలమంది బ్యాంకు ఉద్యోగులు వినాదాలిచ్చుకుంటూ తమ ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు.

సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులపై పగ సాధింపు చర్యలేవీ తీసుకోమని బ్యాంకర్ల అసోసియేషన్ హామీ యిచ్చిందని అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల అసోసియేషన్ కార్యదర్శి శ్రీ సర్వానా బ్యాంకు ఉద్యోగులకు తెలియచేశారు.

సమ్మె చేసిన 12 రోజులకు ఉద్యోగుల వేతనాన్ని తగ్గించడం జరగదని కూడా బ్యాంకర్ల అసోసియేషన్ హామీ ఇచ్చిందట్లు ఆయన తెలియ చేశారు.

వేతన సవరణలలో ఉన్న అన్ని అవకతవకలను తొలగిస్తూ అక్టోబరు మాసం మొదటి వారంలో ఒక కొత్త ఒప్పందాన్ని సవరించుకోవడం జరుగుతుందని, తమసమ్మె పూర్తిగా జయప్రదమైన కారణంగా దేశం - నిలువున్న బ్యాంకులలోనూ ఈరోజునుండే పని ప్రారంభం అవుతుందని శ్రీ సర్వానా బ్యాంకు ఉద్యోగులకు తెలియచేశారు.

## బొంబాయిలో

బొంబాయి, సెప్టెంబరు 28

బ్యాంకు ఉద్యోగులు, యజమానులకు నిన్న జరిగిన ఒప్పందంవల్ల బొంబాయి బ్యాంకు ఉద్యోగులు ఆనందోత్సాహంతో బాణా సంచా కాల్చి, 12 రోజుల ఆందోళన అనంతరం యీ రోజు పనిలో చేరారు.

మామూలు బ్యాంకు కార్యక్రమాలు కొనసాగేందుకు రెండు మూడు రోజులు పట్టవచ్చునని భావిస్తున్నారు. కొందరు మూడు పెద్ద సంఖ్యలో బారులు తీర్చి ప్రజలు నిల్చివున్నారు.

పెండింగ్ వున్న చెక్కు లన్నింటిని క్లియర్ చేసేందుకు మూడు రోజు పడుతుందని బ్యాంకు యజమానులు సంఘ ప్రతినిధి తెలియ చేశారు.

## మద్రాసులో

సన్నెందు రోజుల ఆందోళన అనంతరం తమకోరికలు 10 శాతం మంది బ్యాంకు ఉద్యోగులు యీరోజు ఉదయం నుండి పని ప్రారంభించారు.

ఉదయం తమ విధులు చిన్నాంగా ఉద్యోగులు మద్రాసులో ప్రదర్శన జరిపారు.

# సున్నపు బట్టీల తొలగింపుపై 'స్టే'

## ఖమ్మం జిల్లా కలెక్టరుచే ఉత్తర్వు జారీ

విశాలాంధ్ర విలేకరి

ఖమ్మం, సెప్టెంబరు 28

ఖమ్మంపట్టణంలోని బురహాన్‌పురం ప్రాంతంలోనున్న పుబట్టీలు పెట్టుకొని బ్రతుకుతున్న హరిజనులను బేదఖల్ చేయడానికి తహశీల్దారు ఆఫీసునుంచి యివ్వబడిన నోటీసులను నిలుపుదల చేస్తూ జిల్లాకలెక్టరు శ్రీ ప్రేమరాజ్ మాధూర్ "స్టే" ఉత్తర్వు జారీచేశారు.

హరిజనుల తరపున ఖమ్మంజిల్లా రైతు సంఘ అధ్యక్షులు శ్రీ వానిరెడ్డి వెంకటపతి, కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎస్. రామనాథం, జి. రామయ్య ఈనెల 26 వ తేదీన జిల్లా కలెక్టరును కలుసుకొని అర్జీ యిచ్చినమీదట పై ఉత్తర్వు జారీచేయబడింది.

ఖమ్మం పట్టణంలోని దోగంకుంట హరిజనవాడలో నివసిస్తూ 33 హరిజన కుటుంబాలవారు బురహాన్‌పురం ప్రాంతంలో వున్న (సర్వే నెంబరు 105) 3 ఎకరాల పోరంబోకు భూమిలో సున్నపు బట్టీలు పెట్టుకొని గత 50 సంవత్సరాలుగా బ్రతుకుతున్నారు. అదే వృత్తిపై ఇంత కాలంగా జీవిస్తున్న హరిజనులను అర్జీదారుల నుండి తొలగించమని తహశీల్దారు ఆఫీసు నుండి నోటీసులు జారీచేయబడ్డాయి.

అనాడు ఎబూ సమీపాన నివసించి వున్న ప్రభుత్వ పోరంబోకు భూమిలో బట్టీలు పెట్టుకుని జీవించేందుకు వీలుగా ప్రభుత్వం వీరికి యీ భూమిని యివ్వడం జరిగింది. కాని దీనికి సమీపం పెరిగిందనే దుర్బుద్ధితో హరిజనులను వెళ్ళగొట్టాలని స్థానిక అధికారులు తలపెట్టారు.

ఈ పోరంబోకు భూమిలో సున్నపుబట్టీలే కాకుండా అనేకమంది పేదప్రజలు యిందు వేసుకొని నివసిస్తున్నారు.

ఇంతకాలంగా బట్టీలున్న పోరంబోకు భూమి నుంచి తొలగిస్తూండా వుండేందుకు పేదప్రజలంతా సమీకృతు లవుతున్నారు.

## ఏలూరులో టీచరు తొలగింపు

### దివ్యజ్ఞాన విద్యా సమితి కరస్పాండెంటు అక్రమ చర్య

(విశాలాంధ్ర విలేకరి)

ఏలూరు, సెప్టెంబరు 28

థియోసాఫికల్ సొసైటీవారు నిర్వహించే ఏలిమెంటరీ వారశాలలో పనిచేసే టీచరు శ్రీ సువర్ణ సూర్యనారాయణను ఆ పాఠశాల కరస్పాండెంటు అక్రమంగా తన్నివేయడంగా తొలగించినట్లు తెలియవచ్చింది.

ఆయన జూన్ 24 న రిజిస్టరు కావలసి వుంది. హెడ్డుగా రిజిస్టరు దాఖలుచేసి జాయిన్ అయినారు పొందియున్నారు. సెప్టెంబరు 16వరకు సర్వీసులో కొనసాగింది ఏ కారణం చూపకుండానే 16 వ తేదీన హఠాత్తుగా రిజైనుచేస్తూ జూన్ 24 వ తేదీన రిజిస్టరు అయినట్లుగా వారిచ్చిన నోటీసులో పేర్కొన్నారు.

ఈ విషయమై జిల్లా విద్యాశాఖాధికారికి తెలియగా వారు జాతీయ ఉద్యమం వహించి కోర్టులో తేల్చుకోవలసిందని సలహా యిచ్చినట్లు తెలుస్తున్నది.

ఎయిడెడ్ మేనేజిమెంట్లు నిరంకుశ ధోరణికి యింతకంటె నిదర్శనం అవసరంలేదని ఏ టీచరునైనా ఎన్నడైనా యిలాగే ఆకస్మికంటెంటు తొలగించవచ్చని ఆ మేనేజిమెంటు క్రింద వున్న ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు.

## మారుతీరావు, వాసుదేవమూర్తికన్మానం

### — ఏలూరులో

ఏలూరు, సెప్టెంబరు 28

ఆంధ్రనాటక కళాపరిషత్తు ఉత్తమ నాటక, నాటక రచయితగా ఎన్నికయిన శ్రీ గొల్లపూడి మారుతీరావు, నాటకంలో ఉత్తమ నటుడుగా ఎన్నికయిన శ్రీ యం. వాసుదేవమూర్తికి ఏలూరు ఇన్కమ్ ప్రొటెక్షన్ సర్కిలువారు ఈనెల 21 న సన్మానం చేశారు.

ఈ సన్మాన సభకు డాక్టర్ వి. వి. జి. ఉంక్ అధ్యక్షత వహించారు.

శ్రీ యు. తులసి శంకరమంచిసత్యం, నండూరి సుబ్బారావు, సి. రామమోహనరావు, సూర్యప్రకాశరావు ప్రసంగించారు. శ్రీ గాది ప్రభాకరగుప్త వారికి సన్మానించారు.

తర్వాత సన్మానితులు ఉచితరీతిని సమాధానమిచ్చారు.

## వెంకటగిరిలో ఇండ్లస్థలాలు

కలూరు, సెప్టెంబరు 29

పరద దాతలు సమాధానం క్రింద 252 కుటుంబాలకు ఇళ్ళస్థలాలు యిచ్చేందుకై 22 ఎకరాలను ప్రత్యేకం కేటాయిస్తుంది.

వరదదాతల సహాయ పథకం క్రింద కృష్ణా జిల్లా కల్లూరు సమితి వెంకటగిరి గ్రామంలో 200 ఎకరాలు ఇందు నిర్మించాలని కూడా నిర్ణయించింది.

# విజయ స్పిన్నింగ్ మిల్లులో కార్మిక వ్యతిరేక చర్యలు

## శ్రీ జోశ్యభట్ల సత్యనారాయణ ఖండన

విజయవాడ, సెప్టెంబరు 29

గంగూరులోని విజయ స్పిన్నింగ్‌మిల్లు మేనేజ్‌మెంటు మొదటినుండి చట్టాలను ఉల్లంఘిస్తూ కార్మికవ్యతిరేక చర్యలు కొనసాగిస్తూ వుంది. ఈ మేనేజ్‌మెంటు చర్యలను నిరసించవలసినదిగా ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జోశ్యభట్ల సత్యనారాయణ ఒక ప్రకటనలో కోరారు.

ఆ ప్రకటనలో యిలా వుంది.

రోజుకు 8 గంటలకు మించిచేసిన అదనపు పనికి చట్ట ప్రకారం రెండు రెట్లు వేతనం యివ్వడంలేదు.

అనవసర కాలంలో నగదుమాత్రమేలెక్కల్లో చూపి వేతనం యిస్తున్నారు. కార్మికులకు బస్సు లీవు కూడా యివ్వకుండా వాడిస్తున్నారు. డిస్పెన్సరీ నామ మాత్రంగా ఏర్పాటు చేశారు. డిస్పెన్సరీలో మందులులేవు. కార్మికులనే కొనుక్కోమన్నారు అనేదాకా వెళ్ళింది.

క్యాంటిన్ మిల్లుయజమానులే నడుపుతూ కార్మికులవద్ద హెచ్చు రేట్లు వసూలు చేస్తున్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారానికి యింతవరకు వర్క్సు కమిటీని ఏర్పాటు చేయలేదు. లాభాలు వస్తున్నా చట్ట ప్రకారం బోనస్ యివ్వడంలేదు.

మందినీటి వసతి సక్రమంగా లేదు. కార్మికుల మధ్యన రిజిష్టర్లుకూడా సక్రమంగా వుండడంలేదు.

పై అన్ని విషయాలలో మేనేజ్‌మెంటు ఫ్యాక్టరీ ఆక్టును తిన్నంగా వ్యవహరిస్తోంది. అంతేగాక కార్మికులవద్ద అదనపు పని రాబట్టేందుకు గడియారం ముల్లును త్రిప్పి వేస్తుంటారు.

ఈ స్థితిలో కార్మికులు యూనియన్ ఏర్పాటు చేసుకొనే ఆలోచనలో వుంటే తమ చెప్పుచేతల్లో యూనియన్ పెట్టుకోవాలనే దుర్బుద్ధితో యూనియనును మేనేజ్‌మెంటు ఏర్పాటు చేసింది. చివరకు ఆ యూనియన్ మేనేజ్‌మెంటు కనుసన్నల హస్తాలనుండి బయటపడి ఎ. ఐ. టి. యు. సి. కి అనుబంధంగా నడిచే పోటీగానుండే యూనియన్ను రిజిష్టరు చేయించింది.

అంతటితో ఆగకుండా ఎ. ఐ. టి. యు. సి. యూనియన్ కార్యకర్తలను హింసించడం, వారిపై చర్యలు తీసుకోవడం ప్రారంభించారు.

టిఫిన్ కారియర్లు కార్మికులని మారిపోతే దొంగతనం నేరమౌతుందని శ్రీ థామస్, శ్రీ రఫేల్ అనే ఇద్దరు యూనియన్ కార్యకర్తలను సస్పెండ్ చేసి ఇంత వరకు విచారణ జరపలేదు.

ఇదే విధంగా యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ రామకోటయ్య, కార్యవర్గ సభ్యులు శ్రీ కృష్ణారావు, మరొక కార్యకర్త శ్రీ యాదగిరిలపై మరొక కార్మికుణ్ణి కొట్టారనే నేరమౌతుందని అనవసరంగా సస్పెండ్ చేశారు.

ఈ విధంగా మేనేజ్‌మెంటు చేస్తున్న చట్టవ్యతిరేక, కార్మిక వ్యతిరేక చర్యలను అరికట్ట వలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

ఈ మానేజ్‌మెంటు చర్యలకు వ్యతిరేకంగా రాష్ట్రమందలి కార్మిక సంఘాలన్నీ ఆందోళన చేయాలనీ

విశాలాంధ్ర

1970 సెప్టెంబరు 30 బుధవారం

# అశనిపాతం

ప్రెసిడెంట్ నాజర్ హఠాన్మరణవార్త ఈజిప్టుకు, అరబ్ రాజ్యాలకు, యావత్ప్రపంచానికి, ప్రత్యేకించి భారతదేశానికి అశనిపాతం.

జోర్డాన్ అంతర్యుద్ధ విరమణపై సంతకాలు చేసిన కొన్ని గంటలకే మరణించిన నాజర్ తాష్కెంట్ ఒప్పందంపై సంతకం చేసిన కొన్నిగంటలలోనే మరణించిన మాజీప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రివలెనే వీరమరణం పొందారు. యుద్ధంలో ఎంతటి ధైర్యాన్ని ప్రదర్శించారో, శాంతి స్థాపనలోనూ అట్టి స్థైర్యాన్ని ప్రదర్శించటం శాస్త్రి, నాజర్‌ల సామాన్య ధర్మం.

యుగయుగాల భూస్వామ్యవ్యవస్థనుండి, అరబ్ రిపబ్లిక్‌ను ఒక్కఉదుటున పైకిలాగి పెట్టుబడిదారీయేతరమార్గంలో సోషలిజం వైపు నయనించే దిశలో నాజర్ మళ్ళించారు.

సూయజ్‌పై బ్రిటన్ దాడిచేసినపుడు, అపారమైన ధైర్యసాహసాలు ప్రకటించారు. సామ్రాజ్య వ్యతిరేక పోరాటంలోరాటు దేలారు. సోవియట్ యూనియన్ అరబ్‌దేశాల నిస్వార్థ మిత్రదేశమని గుర్తించిననాయకుడు నాజర్. అలీనవిధానాన్ని రూపొందించినప్రపంచనాయకులలో నెహ్రూ, టిటోలతోపాటు నాజర్ ఒకరు. భారత దేశానికి ఆప్తమిత్రుడు. అన్ని గడ్డు సమయాలలోను అచంచల మిత్రత్వాన్ని ప్రదర్శించిన నేస్తం.

అన్నిటికీ మించి, అరబ్ రాజ్యాలను ఐక్యం చేయటంలోనూ, ఇజ్రాయిల్ దురాక్రమణను ఎదిరించటంలోనూ, తిరిగి ఇజ్రాయిల్‌తో సూతబద్ధమైన శాంతి ప్రతిపాదనలకు అంగీకరించడంలోనూ నాజర్ గొప్ప రాజకీయ పరిపక్వతను ప్రదర్శించారు. పెక్కు ఇతర అరబ్ రాజ్యాలచే ఈ ఒప్పందాన్ని ఆమోదింపజేయటంలో నాజర్ గణనీయమైన పాత్ర వహించారు.

పశ్చిమాసియా పరిణామాలు అతి క్లిష్ట దశలో ఉన్నయీనాడు నాజర్ మృతి, ద్వారా కలిగే లోటును పూడ్చటం తేలిక గాదు. మిట్ట మధ్యాహ్నమే అంధకారం వ్యాపించింది.

ఆర్థిక, రాజకీయ, వైదేశిక విధానాలలో నాజర్ నిర్మించిన బలమైన పునాదులను అంటిపెట్టుకునే, అరబ్ రిపబ్లిక్ పురోగమిస్తుందని ఆశించవచ్చు. ఈజిప్టుకు మాత్రమేగాక అరబ్ ప్రపంచ పురోగతికి కూడా అదే ఏకైకమార్గం. నాజరుమృతికి మరొకమారు మా గాఢ సంతాపం తెలియజేస్తున్నాం.

# ముఖ్యమంత్రుల సమావేశం

శనివారంనాడు ప్రారంభమైన ముఖ్యమంత్రుల సమావేశం ముగిసింది. సమావేశ ఫలితాలుచూచినప్పుడు సమావేశానికి ఒక్కరోజుముందు మా సంపాదకీయంలో వీసంశయాలు వెలిబుచ్చామో అవి వాస్తవమని తేలింది.

భూ సంస్కరణలు సక్రమంగా అమలు జరిగితేనే దేశంలో ప్రజా స్వామ్యం నిలవగలదనీ, ఈ విషయంలో రాష్ట్రాల ఆచరణ నిరుత్సాహకరంగా వుందనీ, ప్రస్తుతమున్న గరిష్ట పరిమితిని యింకా తగ్గిస్తేతప్ప భూ సంస్కరణలవల్ల ప్రయోజనం లభించదనీ సమావేశాన్ని ప్రారంభిస్తూ ప్రధాని చెప్పారు.

గరిష్ట పరిమితిని తగ్గించేసమస్య కాస్తా ఈ సమావేశంలో భగ్నంచేయబడింది. దీనికి ప్రధానబాధ్యులు ఆంధ్ర, మహారాష్ట్ర రాజస్థాన్ ముఖ్యమంత్రులు.

భూ సమస్య మనరాష్ట్రంలో అమలు జరిగినట్లు కల్లిబొల్లిమాటలుచెప్పి బుకాయించారు మన ముఖ్యమంత్రి.

భూములను కలిగివుండటం మహాపాతకమనే అభిప్రాయం వ్యాపించనియరాదంటూ మహారాష్ట్ర ముఖ్యమంత్రి వాదన. ఆయనపేర, ఆయన భార్యపేర విలువైన వందల ఎకరాల వ్యవసాయ క్షేత్రాలను ఎలా ఆకట్టుకుంటి వివరాలు ఈ మధ్యనే యిచ్చారు. అలాంటి ముఖ్యమంత్రి ఈ అభిప్రాయం చెప్పటంలో ఆశ్చర్యంలేదు. రాజస్థాన్ ముఖ్యమంత్రి సిండికేట్‌లో అడుగుపెట్టి తనపరి వెనక్కు వచ్చినవ్యక్తి మన రాష్ట్రముఖ్యమంత్రి తన అవసరంకొద్దీ ఇందిరాగాంధీ వర్గంలో వున్నారేగాని కాంగ్రెసు విధానాలు వంటబట్టి కాదని యిప్పుడిప్పుడే బాహాటంగా బయటపడుతున్నారు.

1948 లో ఆంధ్ర ప్రాంతంలో ఎస్టేట్లరద్దు చట్టం చేశారు. అదే సంవత్సరం తెలంగాణాలో జాగీర్లరద్దు చట్టం చేశారు. 1954 లో తెలంగాణా ప్రాంతంలోనూ, 1957 లో ఆంధ్ర ప్రాంతంలోనూ ఈ నాందారీ రద్దు చట్టాలు చేశారు. 1950 లో తెలంగాణాలోనూ, 1956 లో ఆంధ్ర ప్రాంతంలోనూ కవులుదారీ చట్టాలు చేశారు. ఇన్ని చట్టాలు చేసినా పేద రైతాంగానికి జరిగిన మేలు అతిస్వల్పం.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన అనంతరం 1961 లో భూగరిష్ట పరిమితిచట్టం చేశారు. చట్టంలోని లొసుగులవల్ల, మినహాయింపులవల్లన దాదాపు అదనపుభూమి మిగలలేదు. కాస్తోకూస్తో మిగిలినాఅదికూడాస్వాధీనంచేసుకునే చిత్తశుద్ధిగాని, మనోబలంగాని ప్రభుత్వానికి లేకపోయింది. ఆ మినహాయింపులను పరిశీలిస్తామని ముఖ్యమంత్రి హైదరాబాదుకుతిరిగివచ్చిన మీదట అన్నారనుకోండి. వెనుకటిమాటలలాగానేఇదిబూటకంకాదనేహామీఏముంది.

భూస్వాముల ప్రాబల్యంక్రింద బ్రతుకుతున్న ఈ ముఖ్యమంత్రులు పక్కదారులు పట్టిస్తున్న ఈసమస్యపై దేశంమొత్తంగా కదిలిన పేదప్రజానీకంగాని, ప్రజాస్వామ్యశక్తులుగాని ఉద్యమం వహించవలసివుంది. విజయంసాధించేవరకు విశ్రమించబోవు.

# కేరళ మధ్యంతర ఎన్నికలు - ఒక సమీక్ష

ఇటీవల కేరళలో జరిగిన మధ్యంతర ఎన్నికలు భారత రాజకీయ రంగంలో నూతన ప్రయోగం. ఈ ప్రయోగానికి కేరళ ప్రజలు సమ్మతించారని ఎన్నికల ఫలితాలు తెలియజేస్తున్నాయి.

ఎన్నికల అనంతరం వివిధ పార్టీల పరిస్థితి గురించి తెలుసుకోవటానికి ఫలితాలను వివరంగా సమీక్షించటం అవసరం.

ఐక్యసంఘటనలో కమ్యూనిస్టుపార్టీకి 16, ముస్లిం లీగ్ 12, ఆర్.యస్.పి 6, ప్రజా సోషలిస్టుపార్టీకి 3 సీట్లు లభించాయి. కాంగ్రెసు 32 స్థానాలు, పద్నాలుగు 131 నుంచి కాస్త సమ్మిళితం కానప్పటికీ ఐక్యసంఘటనకు కలిసి 63 స్థానాలు లభించాయి.

మార్క్సిస్టుపార్టీ నాయకత్వానగల కూటమిలో వివిధ పార్టీల స్థానాలు యిలా వున్నాయి. మార్క్సిస్టు పార్టీ 29, యస్. యస్. పి 6, ఐ. యస్. పి 3, కే. టి. పి. 4, కె. యస్. పి. 4. మార్క్సిస్టుకు అనుబంధిగా ఇండిపెండెంట్లు 5, మొత్తం 47. కేరళ కాంగ్రెసుకు 12 సీట్లు. మార్క్సిస్టులు మద్దతుతో ఇండిపెండెంట్లుగా పోటీ చేసిన సిండికేట్ అభ్యర్థులు 5 గురు వీరి మొత్తం 17. సిండికేట్, జనసంఘ్, కె. కె. పి. స్వతంత్ర, పార్టీలకు సీటు రాలేదు.

1967 లో గెల్చుకున్న 64 స్థానాల్లో మార్క్సిస్టులు 25 స్థానాలు కోల్పోయారు. ఓడిపోయిన 25 స్థానాల్లో 14 స్థానాలు మార్క్సిస్టులకు దాదాపుగా స్థానం.

కాంగ్రెస్ గెలుచుకున్న 36 స్థానాలలో 18 స్థానాలు మార్క్సిస్టు పార్టీ నుంచి గెలుచుకున్నవి. మరో 5 మార్క్సిస్టు కూటమికి చెందిన యస్.యస్.పి. నుంచి గెల్చుకున్నవి. మరొకటి మార్క్సిస్టుల ఉన్నతపార్టీ కె. టి. పి. నుంచి గెలుచుకుంది.

1967 లో కాంగ్రెస్ గెలుచుకున్న అయిదు స్థానాలలో మూడింటిని మార్క్సిస్టులు ఈ దఫా గెల్చుకున్నారు. మార్క్సిస్టులకు బలమైన ప్రాంతమైన మలబార్‌లో కాంగ్రెసు 11 స్థానాలు, కమ్యూనిస్టు పార్టీకి 2 స్థానాలు లభించాయి. 1967 ఎన్నికల్లో మలబారు జిల్లాలు నార్గిపోకోడ్ (కన్నూర్, కాలికట్, మల్లాపురం, పాల్ఘాట్) జిల్లాలో కాంగ్రెసుకూటానికి, కమ్యూనిస్టు పార్టీకి గాను, ఒక్క సీటు అయినా రాలేదు.

## మలబారు సీట్లు

మలబారు ప్రాంతంలో ముస్లింలీగ్‌ను ఈ దెబ్బతో సర్వనాశనం చేస్తామని మార్క్సిస్టులు ఎంతో విశ్వాసం పోయారని అది సార్థకంకాలేదు. మల్లాపురం జిల్లాలో ముస్లింలీగ్‌కు 9 స్థానాలు వచ్చాయి. కన్నూర్‌లో 1, కాలికట్‌లో 2 సీట్లు ముస్లింలీగ్‌కు దక్కాయి.

1965; 67 ఎన్నికల రెండింటిలో మార్క్సిస్టులు గెలుచుకున్న మల్లాపురం నియోజకవర్గంలో మార్క్సిస్టు మంత్రి శ్రీ ఇంబిచ్చిబావా పోటీచేసి ఈ దఫా ఓడిపోయారు. మల్లాపురం జిల్లా నుంచి సిండికేట్ - మార్క్సిస్టు ఇండిపెండెంట్ ఒకరు మాత్రం ఎన్నికయ్యారు.

పాల్ఘాట్ జిల్లాలోని 10 సీట్లు మార్క్సిస్టులు దాని కూటమిలోని వారు గెలుచుకున్నారు. అయితే పాల్ఘాట్ జిల్లాలో మార్క్సిస్టులు బలం ఇనుమడించి అంతలేదు. రాష్ట్రంలోని మరో జిల్లాలో పోలింగ్ తీరే ఈ జిల్లాలో పోలింగ్ చాలా తక్కువగానే జరిగింది. మార్క్సిస్టులు ఇతర పార్టీల ఎన్నికల యంత్రాంగాన్ని వినియోగించలేదు. రాష్ట్ర సంతలో సగటున 74.8 శాతం ఓట్లు పోలయితే పాల్ఘాట్ జిల్లాలో మాత్రం 65 శాతం ఓట్లే పోలయినాయి. అయినా 1965, 67 ఎన్నికలకన్నా మార్క్సిస్టు అభ్యర్థులకు లభించిన మెజారిటీ తగ్గింది.

ఉదాహరణకు శ్రీ నంబూద్రిపాద్‌కు 1965 లో 7 వేలు, 1967 లో 12 వేల ఓట్లు మెజారిటీ లభించగా ఈ దఫా 2500 ఓట్లు మెజారిటీ మాత్రమే లభించింది. మెజారిటీ పోలింగ్‌బూత్‌ల్లో నంబూద్రిపాద్ కన్నా టి. వి. గోపాలన్‌కు ఎక్కువ ఓట్లు వచ్చాయి.

మలబారుజిల్లాలోని వివిధ పార్టీల బలాబలాలు యిలా వున్నాయి:

| పార్టీలు | పాల్ఘాట్ | మలప్పురం | కాలికట్ | కన్నూర్ | మొత్తం |
|---|---|---|---|---|---|
| కమ్యూనిస్టు | 2 | 1 | — | — | 3 |
| ఏ యస్. పి. | 1 | — | — | — | 1 |
| లీగ్ | 1 | 2 | 9 | — | 12 |
| కాంగ్రెస్ | 3 | 6 | 2 | — | 11 |
| | | | | | 27 |
| మార్క్సిస్టుపార్టీ | 5 | 1 | — | 8 | 14 |
| కె. యస్. పి. | — | — | — | 1 | 1 |
| యస్. యస్. పి. | — | — | — | 1 | 1 |
| ఐ. యస్. పి. | 1 | 1 | — | — | 2 |
| | | | | | 18 |
| సిండికేట్ | | | | | |
| ఇండిపెండెంట్ | 1 | 1 | 1 | — | 3 |
| | | | | | 48 |

## సెంట్రల్ కేరళ

సెంట్రల్ కేరళను చెందిన త్రిచూర్, ఎర్నాకులం, కొట్టాయం, అలెప్పీల పరిస్థితి చేస్తే, ఈ ప్రాంతంలో కేరళ కాంగ్రెసు తోడ్పడ యజమానులు, వర్గ, నాయర్ సొసైటీల మద్దతు వున్నదిగా వుంది. వీటి ప్రోత్సాహంతోనే 1965 లో కేరళ కాంగ్రెస్ 23 స్థానాలు సంపాదించింది. తర్వాత ఈ గ్రూపులో వివిధ వర్గాల మధ్య తగవులు ఎర్పడి 1967 ఎన్నికల్లో 5 సీట్లు మాత్రమే వచ్చాయి.

గెల్చిన ఐదుగురు కూడా తోడ యజమానులు. వర్గ, నాయర్ సొసైటీలు. శ్రీ నంబూద్రిపాద్ రాజీనామా అనంతరం అమ్మకుట్టన్ ప్రభుత్వంలో చేరారు. తర్వాత కూడా కమ్యూనిస్టు నాయకత్వాన వున్న ప్రభుత్వానికి విధేయులుగా వ్యవహరించలేదు. కాని సిండికేటు రామచంద్రన్ ఒత్తిడి మూలంగా మూడో ప్రయత్నం చేశారు. కాని అది వాస్తవంగా మార్క్సిస్టుల రెండో ప్రయత్నం పనిచేసింది.

తోడ యజమానులు. వర్గ, నాయర్ సంతర్వర్గాలు సమిష్టిగా పుంజుకుని మూలంగానే ఈ సెంట్రల్ జిల్లాలో కమ్యూనిస్టు పార్టీకి 4 స్థానాలు మాత్రం లభించాయి. కాంగ్రెసుకు 11 స్థానాలువచ్చాయి. విధిలేనిపరిస్థితి ప్రసంబూద్రిపాద్ మంత్రివర్గంలో అనివార్యంగా చేరవలసి వచ్చింది. ఈ

# నామాకు చరణ్ సింగ్ తిరస్కృతి

లక్నో, సెప్టెంబరు 28

గవర్నరు ఆదేశం ప్రకారం రాజీనామా చేయడానికి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్ నేటి రాత్రి తిరస్కరించారు.

మిశ్రమ మంత్రివర్గానికి కాంగ్రెసు తోడ్పాటును ఉపసంహరించిన పరిణామం తనను రాజీనామా చేయవలసిందిగా కోరుతూ గవర్నరు రాసిన లేఖను నవాబ్ చేస్తూ ముఖ్యమంత్రి నేటిరాత్రి గవర్నరుకు ఒక లేఖను పంపించారు.

నేటి ఉదయం గవర్నరు ముఖ్యమంత్రికి ఒకలేఖ వ్రాశారు. "ఉత్తరప్రదేశ్‌లో పరిస్థితిపై అటార్నీ జనరల్ అభిప్రాయం తెలిసికొన్నాను. మిశ్రమ మంత్రివర్గంలో పెద్ద భాగస్వామి అయిన కాంగ్రెసు ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించిన దృష్ట్యా మీరు ముఖ్యమంత్రి పదవికి కొనసాగటం రాజ్యాంగ విరుద్ధమనే అభిప్రాయంతో నేను ఏకీభవించాను" అని గవర్నరు తెలిపారు.

శ్రీచరణ్‌సింగ్ గవర్నరుకు తిరిగి వ్రాసిన లేఖలో అనేక ప్రశ్నలు సంధించి, గవర్నర్ పక్షపాతి వైఖరిని ఆక్షేపించి అనంతరం ఈ విషయమై ఆయన ఒక నిర్ణయం తీసికుంటారని తెలుస్తోంది.

శాసనసభలో బలాబలాలు తేలకుండా మెజారిటీ లేనివారినే గవర్నర్ ఎలా తేల్చగలరని శ్రీ చరణ్‌సింగ్ ప్రశ్నించారు.

అక్టోబరు 8న ప్రారంభ మవబోయే శాసనసభను ఎదుర్కోవడానికి తాను సిద్ధంగా ఉన్నానని శ్రీ చరణ్‌సింగ్ నొక్కి చెప్పారు. శాసనసభలో తాను మెజారిటీని నిరూపించుకునే అవకాశాన్ని ఇవ్వకుండా ఎందుకు తిరస్కరిస్తున్నారో తెలపాలని ఆయన అడిగారు.

శాసనసభలో బలాబలాలు తేలకుండా మెజారిటీ లేనివారినే గవర్నర్ ఎలా తేల్చగలరని శ్రీ చరణ్‌సింగ్ ప్రశ్నించారు.

అక్టోబరు 8న ప్రారంభ మవబోయే శాసనసభను ఎదుర్కోవడానికి తాను సిద్ధంగా ఉన్నానని శ్రీ చరణ్‌సింగ్ నొక్కి చెప్పారు. శాసనసభలో తాను మెజారిటీని నిరూపించుకునే అవకాశాన్ని ఇవ్వకుండా ఎందుకు తిరస్కరిస్తున్నారో తెలపాలని ఆయన అడిగారు.

శాసనసభ సమావేశం ఎప్పటికి నిర్ణయ మయినప్పటికీ అది ఉద్దేశపూర్వకంగా, రాజ్యాంగ విరుద్ధంగా ఇప్పటికి సమావేశమయినప్పుడు దాని పని విధానంలో గవర్నర్ జోక్యం చేసికోలేరని శ్రీ చరణ్‌సింగ్ అన్నారు.

గవర్నర్ తన (మెజారిటీ, మైనారిటీ నిర్ణయం) శాసనసభ నిర్ణయించ వలసిన సమస్య అని అన్నారు.

పంజాబ్‌లో బాదల్ మంత్రివర్గానికి జనసంఘ్ మద్దతు ఉపసంహరించిన అనంతరం బాదల్ ప్రభుత్వం రద్దు చేయబడలేదు. రాజీనామా చేయాలని ఎవరూ డిమాండ్ చేయనూలేదు. శ్రీ బాదల్‌కు మెజారిటీ నిరూపించుకునే అవకాశం ఇవ్వబడింది అని ఆనంద్ తెలిపారు.

[illegible] లేఖలో బ్రిటిష్ రాజ్యాంగ మంత్రివర్గాన్ని ఉదాహరించిన విషయం కూడా పేర్కొన్నారు.

అప్పుడు శ్రీ అజమ్‌ఖాన్ శాసనసభలో మెజారిటీ సిద్ధంగాలేనందున మంత్రివర్గాన్ని రద్దుచేయవలసివచ్చింది.

అయితే తాను మెజారిటీని నిరూపించుకోవడానికి సిద్ధంగా ఉన్నానని శ్రీ చరణ్‌సింగ్ చెప్పారు.

"మీరు ఏకపక్ష నిర్ణయాలు తీసుకుని, మంత్రివర్గం ఏర్పరచడానికి మరొకరిని ఆహ్వానించమన్నారా?" అని చరణ్‌సింగ్ ప్రశ్నించారు.

## లేఖ తెచ్చిన తంటా

లక్నో, సెప్టెంబర్ 28

గవర్నరు శ్రీ గోపాలరెడ్డికి ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్ రాజీనామా సమర్పించారన్న వార్త రావడంతో నేటి రాత్రి లక్నోలో పెద్ద గందరగోళం జరుగుతోంది.

నేటిరాత్రి 11 గంటలకు శ్రీ చరణ్ సింగ్ గవర్నరుకు పంపిన ఒక లేఖ ఈ గందరగోళానికి కారణమని తెలుస్తోంది.

ఆ వార్తను ధృవీకరించుకోవడానికి పత్రికలవారు ఇటు నుంచి అటు హడావుడిగా పరుగులు తీస్తున్నారు.

రాజ్ భవన్‌లో లైట్లు ఆర్పివేశారు. టెలిఫోన్లు పనిచేయడంలేదు. శ్రీచరణ్ సింగ్ నిద్రపోవాలని చెప్పి వెళ్ళిపోయారు.

## రాజ్‌నారాయణ్ అయాచిత సలహా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28

ఉత్తరప్రదేశ్ గవర్నరు పదవికి రాజీనామా చేయవలసిందిగా ఎన్.ఎస్.పి. నాయకుడు శ్రీ రాజ్‌నారాయణ్ సిండికేట్ నాయకులు శ్రీ సి. బి. గుప్తాను సలహా అయాచిత సలహా ఇచ్చారు.

తన పదవికి రాజీనామా చేయవలసిందిగా ఆయన ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

అక్టోబరు 8 వ తేదీన శాసనసభా సమావేశం ఏర్పాటు చేసిన తర్వాత కూడా గవర్నర్ ఈ దుర్మార్గ తీరుగా వ్యవహరించడం 'ఉత్తర బుద్ధితో' చూడాలని ఆశించారు.

## యు.పి. గవర్నర్‌కు త్రిపాఠి లేఖ

లక్నో, సెప్టెంబరు 28

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చరణ్ సింగ్ రాజీనామా చేసినా లేదా ఆయనను బర్తరఫ్ చేసినప్పటికీ కొత్త మంత్రివర్గం ఏర్పాటుకు తనను ఆహ్వానించాలని శాసనసభా కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీ కమలాపతిత్రిపాఠీ నేడు గవర్నర్‌కు లేఖ రాశారు.

[illegible] పెద్ద పార్టీకి తాను నాయకుడినని ఆయన గుర్తుచేశారు.

ఇతర కొన్ని పక్షాల తోడ్పాటుతో తాను సభలో కాంగ్రెసు మెజారిటీ ఉందని కూడా ఆయన పునరుద్ఘాటించారు.

రాష్ట్రీయ కాంగ్రెసు కార్యవర్గం, పార్లమెంటరీ బోర్డుల సంయుక్త సమావేశం ఆమోదించిన రెండు తీర్మానాల ప్రకారం కూడా గవర్నరుకు తనను ఎంపికచేయాలని ఆయన అన్నారు. శ్రీ చరణ్ సింగ్‌రాజీనామాను డిమాండ్ చేస్తూ గవర్నరు తీసుకున్న చర్య రాజ్యాంగవిరుద్ధమని, వాస్తవంగా కాంగ్రెసు తోడ్పాటు ఉపసంహరించిన అనంతరం తక్షణమే అలాంటి చర్య తీసుకొని యుండవలసి ఉండదని ఒక తీర్మానంలో తెలిపారు.

శ్రీ చరణ్‌సింగ్ రాజీనామా చేయని పక్షంలో ముఖ్యమంత్రి పదవినుండి ఆయనను ఇర్తరఫ్ చేయాలని గవర్నరును ఆ తీర్మానం కోరింది.

అంతచేత మంత్రివర్గాన్ని ఎన్నుకు చేయడానికి శాసనసభా కాంగ్రెసుపార్టీ నాయకులు శ్రీ కమలాపతి త్రిపాఠి గవర్నరు ఆహ్వానించారు. కాంగ్రెసుకు ఇతర పక్షాల తోడ్పాటు ఉన్నది. శాసనసభా మెజారిటీని చూపించే శక్తి ఉన్నదనటానికి సుస్పష్ట ప్రమాణాన్ని ఎన్నుకు చేయగలిగిన స్థితిలో కాంగ్రెసువారే ఉన్నారని ఆయన తెలిపింది.

గత కొద్దిరోజులలో జరిగిన పరిణామాలవల్ల శ్రీ చరణ్‌సింగ్ విజ్ఞప్తిమేరకు మధ్యంతర ఎన్నికలను వ్యతిరేకించి ముఖ్యమంత్రి పదవికి కాంగ్రెసు తోడ్పాటును ఎంపికచేయడానికిగాను సోషలిస్టు బృందాలను పల్చించిన వ్యక్తిగా శ్రీ చరణ్‌సింగ్ విజయం యువజన జనతాదళానికి మరొక తీర్మానం తెలియజేసింది.

ఈ కారణంవలన, రాజకీయ పరిణామాలు దోహదం చేసేందుకు ఈ పరిణామాలను హర్షించాలని ఆ తీర్మానం తెలియజేసింది.

## జనసంఘం పార్టీ మెంటరీ బోర్డు వ్యాఖ్య

కేంద్రంలోని అధికారపక్షం రాజీనామా ప్రయోజనాలను రక్షించడానికి శ్రీ చరణ్ సింగ్ రాజీనామాను గవర్నరు కోరారని జనసంఘం పార్లమెంటరీబోర్డు నేడు వ్యాఖ్యానించింది.

ఈ చర్య తీసుకున్న రాష్ట్రగవర్నరు శ్రీ గోపాలరెడ్డిని కేంద్రంపనిమీద నిలిపివేయ అని కోరింది.

విదేశీ మార్పిడిని రద్దుచేసుకొని ఉత్తరప్రదేశ్‌లో రాజ్యాంగం, ఎమర్జెన్సీలను విధించుకోవాలనిరాష్ట్ర రక్షణను విని, గిరికి తోడు విజ్ఞప్తి చేసింది.

## పార్టీ లక్ష్యాలసాధన చర్యలు

పార్టీలక్ష్యాలను సాధించుకోడంకోసం ఈర్ష్యనుతీసుకున్నారని పండితేకేట్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ వ్యాఖ్యానించారు.

శ్రీ చరణ్ సింగ్‌కు స్పష్టమైన మెజారిటీ ఉన్నదని ఆయన అన్నారు.

శ్రీ చరణ్ సింగ్ రాజీనామాను కోరుతూ గవర్నరు తీసుకున్న చర్య ప్రజాస్వామిక సిద్ధమైందని పండితేకేట్ నాయకులు శ్రీ ఎస్. కె. పాటిల్ అన్నారు.

## బ్యాంకుల్లో సాధారణ పరిస్థితి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28

నేడుబ్యాంకు ఉద్యోగులసమ్మెవిరమించడంతో దేశమంతా బ్యాంకులు మామూలుగానే పనిచేశాయి.

అయితే ఈ రోజు ఢిల్లీలోని బ్యాంకుల్లో పని రెండు గంటలు ఆలస్యంగా ప్రారంభమయింది. ఎందుకంటే గత రాత్రి మేనేజ్‌మెంటుతో జరిగిన ఒప్పందంగూర్చి ఇక్కడి ఉద్యోగులకు తెలియజేయబడలేదు.

కొద్దినేపైన తర్వాత ఇక్కడ పెద్ద బహిరంగ సభలో ఉద్యోగుల కార్యదర్శి శ్రీ పర్వానా ఒప్పందం వివరాలను వారికి తెలిపారు. మధ్యాహ్నం బ్యాంకులపని సాధారణంగానే కొనసాగింది.

సమ్మె విరమింపబడిన వార్త ప్రొద్దుటు పత్రికల్లో పడటంతో బ్యాంకులముందు పొడుగాటి క్యూలు ప్రత్యక్షమయ్యాయి.

ఇక్కడి నార్త్‌పటేల్ నగర్‌లో నేషనల్ గ్రిండ్లే బ్యాంకుయొద్ద 2 వందలమందిగా ఉద్యోగులు విజయోత్సవాలు జరుపుకున్నారు ప్రదర్శనలు, విందులతో చుట్టుపక్కల అంతా కోలాహలంతో నిండిపోయింది.

## తుఫాను బాధితులకు ప్రధాని చేరు. 25000

హైదరాబాద్, సెప్టెంబరు 28

జంట నగరాల్లోని ఇటీవలి తుపాను బాధితులకు ప్రధాని రు. 25000 పంపారని రాష్ట్ర ముఖ్యమంత్రి నేడిక్కడ తెలిపారు.

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28

భారత సోవియట్ యూనియన్ల మధ్య స్నేహ, సాంకేతిక సహకారంపై ఒక ఒప్పందాన్ని కేంద్ర మంత్రివర్గం నేడు ఆమోదించింది.

## పునః పరిశీలన

(1 వ పేజీ తరువాయి)

పెట్టే కార్యక్రమాన్ని అన్ని రాష్ట్రాలు బలపర్చుతాయని, తాను పూర్తిగా రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్‌కంటే ఎక్కువ కృషి చేసిందని అన్నారు. ఈ పరిమితిని అగ్రగణ్యతకంటే సమాజంలోని బలహీన వర్గాల తీవ్ర పరిస్థితులను మెరుగుపరచటానికి ప్రాధాన్యతనిచ్చి, కృషి చేయాలని ఉద్ఘాటించారు.

రాష్ట్రంలో చేనేత పరిశ్రమపై 25శాతం సుంకి అధికపరచి వున్న విషయాన్ని ఆయన ఉదాహరణగా పేర్కొన్నారు.

రంగు చీరల ఉత్పత్తిని యీ పరిశ్రమకు కేటాయించటంద్వారా వారికి ఉపాధి సౌకర్యాలను పెంచవచ్చునని అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు సముద్ర తీరం చాలా ఎక్కువగా వున్నదని, మత్స్య పరిశ్రమపై లక్షలాది మంది ఆధారపడి వున్నారని చెప్పారు. వీరందరికి పెద్ద పనులు, నిర్వి సౌకర్యాలు కలుగచేయటంద్వారా తోడ్పడ వచ్చునని చెప్పారు.

అంతచేత సమాజంలోని బలహీన వర్గాలకు తోడ్పడే విధంగా వ్రణాళికా విస్తృతిని, నిర్ధిష్టమైన, ఆచరణ యోగ్యమైన ఒక పథకం అవసరమని అన్నారు. అందుచేత యిలాంటి ఎత్తుగడను రూపొందించడానికి కృషి చేయాలని అన్నారు.

ప్రణాళిక సంఘం పత్తిపనల, ప్రతి రాష్ట్రంలోను ఎందుకోబడిన, ప్రత్యేకాక్షేత్రాలను, సంబంధ పారిశ్రామికాభివృద్ధిని పరిశీలించి సంబంధించిన భాగాలను మా కనుగొని ఎదిమికి దక్షంగా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రులు సమావేశంలో నిర్ణయించటం జరిగిందని చెప్పారు. మా ఎదిమితి దక్షాలనుండి ముగ్గురుకాయిని మాయి పరిశ్రమను తెలుపుకోవలసిందిగా కలెక్టర్లను కోరటం జరిగిందని అన్నారు.

## పనుల నిష్పత్తిపై పరిశీలనకు కేంద్ర బృందం

బాగ వర్షాలు మూలంగా హైదరాబాద్‌లో ఇటీవల సంభవించిన నష్టాన్ని, గోదావరి వరదల వల్ల విజయవాడ జిల్లాలో సంభవించిన నష్టాలను గురించి పరిశీలించేందుకు కేంద్ర బృందం వారం, పది రోజులలో యిక్కడికి రానున్నట్లు కిరిడ్డి తెలియజేశారు.

## టూబులు, రబ్బరు ఫ్యాక్టరీకి కేంద్రం అనుమతి

రాష్ట్రంలోని సర్కార్ జిల్లాలో రబ్బరు; ట్యూబుల ఫ్యాక్టరీని స్థాపించటానికి కేంద్ర ప్రభుత్వం లైసెన్సును మంజూరు చేసిందని ఆయన తెలియజేశారు. ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి రు. 6 కోట్లు లేక రు. 7 కోట్ల వరకు వ్యయమౌతుందని అన్నారు.

## ఉక్కు ఫ్యాక్టరీపై నిపుణుల బృందం

సెప్టెంబరు 30 న జరిగే ఉక్కు ఫ్యాక్టరీ స్థలం నిర్ణయక సంఘ సమావేశానికి పోలీ రమ్యేయగు రాష్ట్ర ప్రతినిధివర్గం ఢిల్లికి వెళ్ళగలదని తెలియజేశారు.

స్థల నిర్ణయం జరిగిన అనంతరం ఉక్కు కర్మాగారానికి శంకుస్థాపన చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

## దుక్క యినుము కర్మాగారం

కొత్తగూడెం వద్ద రు. 2.5 కోట్ల వ్యయంతో దుక్క యినుము కర్మాగారాన్ని స్థాపించటానికి, బక్కరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమంక్రింద రు. 1.3 కోట్లగ్రాంటును ఇవ్వటానికి అంగీకరించడం జరిగిందని చెప్పారు. ఈ కర్మాగారం రోజుకు 50 టన్నుల దుక్క యినుమును ఉత్పత్తి చేయగలదని చెప్పారు.

## బ్యాంకు ఉద్యోగుల ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28

బ్యాంకు ఉద్యోగులు-యజమానుల మధ్య జీతాల ఒప్పందంపై నవ్వబడ్డ 12 శాతం పెంపుదల సంతకాలు చేస్తారు. ఈ ఒప్పందం 1970 జనవరి నుంచి 4 సంవత్సరాల పాటు అమలులో వుంటుంది.

పట్టణ జనాభా ప్రాతిపదికపై వెల్లడించే కరువు భత్యంలో గల వ్యత్యాసాలను ఈ ఒప్పందంలో తొలగించారు. వేతనాన్ని బట్టి పని చెయ్యాలి.

ఈ ఒప్పందంవల్ల పెరిగిన భారవరంలో నాలుగు వేతనాలు పెరిగినట్లని బ్యాంకు యాజమాన్యం తెలియ జేసింది.

బ్యాంకులలో వున్న ఎ.బి.సి వర్గీకరణను ఈ ఒప్పందంలో వుంచారు.

## ఒప్పందంపై చర్చా వేదిక

నాగపూర్, సెప్టెంబరు 28

బ్యాంకు యాజమాన్యంతో ఉద్యోగుల యూనియన్ కుదుర్చుకున్న ఒప్పందంలో వున్న మంచి చెడ్డలపై చర్చ జరగాలని బ్యాంకు ఉద్యోగుల యూనియన్ కేంద్ర కార్యవర్గం నిశ్చయించింది.

ఈ చర్చలో పార్లమెంటులోని వివిధ బ్యాంకు ఉద్యోగుల యూనియన్‌లకు ఆహ్వానము పంపారు.

ఈ చర్చలో పార్లమెంటు అహ్వానితులతో పాల్గొని అనంతరం చర్చ జరిగే తేదీని నిర్ణయిస్తారు.

## మద్రాసు రేడియో కేంద్రం పేరు మార్పు

మద్రాసు, సెప్టెంబరు 28

తమిళనాడులోని ఆకాశవాణి కేంద్రాలలో ఒకటి ముందు "మద్రాసు" అనే పదం బదులు తమిళ పదమైన "చెన్నై" అనే పదాన్ని వాడుతారు.

ఇందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి యిచ్చింది.

చెన్నై అనే పదాన్ని వాడుటకు అనుమతి యివ్వవలసిందని తమిళనాడు ప్రభుత్వం కిందటకుముందు కేంద్రాన్ని కోరింది. కేంద్రం యీ కోర్కెను అంగీకరించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ కేంద్ర సమాచార శాఖ మంత్రి శ్రీ సత్యనారాయణ తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధికి ఒక లేఖ వ్రాశారు.

ఆకాశవాణి మద్రాసుస్టేషన్‌లో ప్రస్తుతం మద్రాసు పదాన్ని వాడుతున్నారు అని ప్రచారం చేస్తున్నారు. ఇకముందు చెన్నై పదాన్ని వాడుతారని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి సంతోషించి అభినందనలు తెలిపినట్లు తమకు విజయమని తెలిపారు.

## కావేరిపై చర్చలకు శ్రీ కరుణానిధి

మద్రాసు, సెప్టెంబరు 28

కావేరీనదీ జలాలపై అక్టోబరు 12న తేదీన జరిగే సంప్రతింపులలో పాల్గొనేందుకు తాను ఢిల్లీ వెళ్లనున్నానని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి తెలియజేశారు.

కర్నాటక 1924 ఒప్పందం ప్రాతిపదికపై ఉనికిలోనున్న కావేరీ నదీ జలాల పంపిణీ సమస్యను పరిష్కరించమని తమిళనాడు ఇప్పటికే కోరింది.

1924 ఒప్పందం ప్రాతిపదికపై ప్రస్తుత కర్నాటక రాష్ట్రానికి కేటాయించిన నీటి పరిమాణాన్ని తగ్గించాలని తమిళనాడు కోరుతోంది.

ఇటువంటి కర్యలపల్ల సమస్యకు సంబంధించి పరిష్కారం ఎర్పడుతుందో చెప్పలేమని ఆయన అభిప్రాయపడ్డారు.

## మైసూరు ముఖ్యమంత్రి పాల్గొనే అవకాశం

కావేరీనదీ జలాల సమస్యపై ఢిల్లీలో జరిగే చర్చలలో మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ పాల్గొంటారు.

తమిళనాడు ముఖ్యమంత్రి చర్చలలో పాల్గొనేందుకు అంగీకరించినందువలన తాను కూడా చర్చలలో పాల్గొంటానని శ్రీ పాటిల్ అన్నారు.

## రైల్వే సమ్మెపై యూ ఎయన్ వార్షిక సమావేశం

విజయవాడ, సెప్టెంబరు 28

దక్షిణ మధ్య రైల్వే సమ్మెపై యూ ఎయన్ వార్షిక సమావేశం నేడిక్కడ రైల్వే ఇన్‌స్టిట్యూట్ హాలులో సదరన్ రైల్వే మజ్దూర్ యూనియన్ అధ్యక్షులు శ్రీ జి. రామమూర్తి ప్రారంభోత్సవం చేశారు. దక్షిణ మధ్య రైల్వేకు చెందిన కార్మికులు ఎత్తివేసిన వారాలు (20) మంది ప్రకారం సమ్మెలో పాల్గొనలేదు.

పరిశీలనలు ఉన్నాయి. సమ్మె రద్దయ్యాక, శ్రీ ఎస్. వి. గిరి అధ్యక్షత వహించారు. శ్రీ కె. ఎస్. ఎన్. మూర్తి స్వాగతం చెప్పారు. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వి. కె. చైతన్య ఎ. ఐ. టి. యు. సి సాగించిన ఉద్యమాలను గురించి కార్యదర్శి నివేదికను గురించి వివరించారు.

## నిజామాబాద్ రూరల్ సర్కిల్ ఘాతుకం

### నిష్పక్షపాత చర్యకై హోంమంత్రి డిమాండ్

హైదరాబాద్, సెప్టెంబరు 28

నిజామాబాద్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టరు పూసకాంతమూర్తి శాసనమండలి సభ్యులు శ్రీ కె. నూర్ మహమ్మద్ నిజామాబాద్ జిల్లా కమ్యూనిస్టు నాయకుల కార్యదర్శి శ్రీ అమీనూర్ రహమాన్, నిజామాబాద్ జిల్లా యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ కె. రాజారాం లను రాష్ట్ర హోంశాఖ మంత్రిని కలుసుకుని వివరించారు.

ఈ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ 18 మంది యువకులను పోలీసుస్టేషనుకు పిలిపించి ఎదారణ ఎమి జరపకుండానే వారిని కొట్టడం ప్రారంభించాడు.

ఇటీవల యువజనసమాఖ్య సమావేశంలో 'ఘటాం' గ్రామ మాజీ సర్పంచు సాయిలు కుంటకోణాన్నిగురించి వివరణకోసం వారిని గ్రామానికి రమ్మని చెప్పి ఒక తీర్మానం చేశారు.

ఈ మార్చింగ్ సొసైటీ కార్యదర్శిగా సమ్మెక్కడాలు ఈ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ యువకులలో భయోత్పాతం పుట్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. నిజామాబాద్ జిల్లా యువజన సమాఖ్య అధ్యక్షులు శ్రీ ఎల్. గంగారెడ్డితో సహా 18 మంది యువకులు ప్రస్తుతం పోలీసు కస్టడీలో దాదాపు గురవుతున్నారు.

ఈ సర్కిల్ ఇన్‌స్పెక్టరును సస్పెండ్ చేసి ఈ ఘటనపై వివరణ జరిపించాలని శ్రీ కె. ఎల్. మహేంద్ర హోం మంత్రికి విజ్ఞప్తి చేశారు.

ఈ విషయంపై తాను దృష్టి చేస్తానని హోం మంత్రి హామీ ఇచ్చారు.

దుర్గాపూర్, సెప్టెంబరు 28

దుర్గాపూర్ ఉక్కు కర్మాగారంలోని ఉక్కును కరగబోసే విభాగంలో నేడు లాకౌట్ ప్రకటించడంతో అన్ని విభాగాలలో స్తబ్ధత నెలకొంది.

# యు. పి. ప్రజల అఖండ విజయం

## గవర్నర్ ఆదేశంపై కమ్యూనిస్టు నాయకుల హర్షం

లక్నో, సెప్టెంబరు 29

"యు. పి. ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్‌పై గవర్నర్ తీసుకున్నచర్య రాష్ట్ర ప్రజలకు ఘన విజయం" అని కమ్యూనిస్టు నాయకులు శ్రీ జడ్. ఎ. అహ్మద్, శ్రీ కాశీశంకర్ శుక్లా, శ్రీ రమేష్‌సిన్హా, హర్షం ప్రకటించారు.

యు. పి. లో ప్రస్తుతం ఎర్పడ్డ పరిస్థితి పట్ల సంతోషం వ్యక్తపరచటం పొరబాటు అవుతుందని, ఎందుకనగా ప్రభుత్వాన్ని కైవశం చేసుకునేందుకు అభివృద్ధి విరోధక శక్తులూ, మతశక్తులు కలిసినట్లు కానవస్తున్నదని వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

అందువల్ల ప్రగతిశీల కార్యక్రమంతోను, ప్రజాసేవా దృక్పథంతోను ముందుకు సాగే ప్రభుత్వం ఎర్పడాలి. ప్రస్తుత పరిస్థితి ప్రగతిశీల, ప్రజాస్వామ్య, లౌకిక శక్తులు తక్షణమే ఐక్యం కావాలని వారు విజ్ఞప్తి చేశారు.

"దరణ్‌సింగ్‌ను తొలగించాలి" అని అక్టోబరు 8 న నిర్ణయించిన కార్యక్రమాన్ని "ప్రజల విజయం" రోజుగా పాటించాలని పార్టీ కార్యకర్తలు విజ్ఞప్తి చేశారు.

## కృపలాని వ్యాఖ్య

గవర్నర్ చర్య రాజ్యాంగ విరుద్ధమని ఆచార్య కృపలానీ వ్యాఖ్యానించారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, రాష్ట్రంలోని తమ ఎమ్మెల్యేలు ఈ చర్యకు బాధ్యులని ఆయన అభిప్రాయపడ్డారు.

ఇటువంటి చర్యలపల్ల సమస్యలు [illegible] వంటి సమస్యలు ఎర్పడుతుందో చెప్పలేమని ఆయన అన్నారు.

## ఎస్. ఎస్. పి. నాయకుని వ్యాఖ్య

దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను గవర్నర్ కాలరాస్తున్నారని, అల్లాహాబాద్ ఎస్. ఎస్. పి. పార్లమెంటు సభ్యుడు శ్రీ జార్జిఫెర్నాండెజ్ వ్యాఖ్యానించారు.

యు. పి. లో జరిగిన మార్పులకానే ఎవో ఒకరోజు రాష్ట్రపతి కూడా కేంద్ర ప్రభుత్వాన్ని చేజిక్కించుకోవచ్చునని ఆయన అభిప్రాయపడ్డారు.

ఎమర్జెన్సీ విధించి, చరణ్‌సింగ్ ప్రభుత్వం నిట్ట తమ పార్టీ పైలిరో మార్చుకుంటుందని ఆయన అన్నారు.

## సిండికేట్, జనసంఘ్, ఎస్.ఎస్.పి., బి.కె.డి.ల సంయుక్త ప్రకటన

గవర్నరు చర్య, "రాజ్యాంగం ప్రజాస్వామ్యంపై నిగ్గు మాలినదాడి" అని సిండికేట్, జనసంఘ్ బి.కె.డి, ఎస్.ఎస్.పి.ల అగ్రనాయకులు నేటి రాత్రి పూలా ప్రాంతం పొయిన తమవారి విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వం అదేశాన్ని గవర్నరు పాటించి రాజ్యాంగ ప్రతిష్ఠను కాపాడుతుందో చివరమెట్టు, తమ అభిప్రాయ గౌరవాన్ని తగ్గించుకున్నారని వారు అభిప్రాయపడ్డారు.

గవర్నర్ నిరంకుశ చర్యకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ప్రజాభిప్రాయాన్ని సమీకరణ పూనుకోవలసిందిగా వారు అన్నారు.

సంయుక్త ప్రకటనపై శ్రీయుతులు సి. బి. గుప్తా, (సిండికేట్) నానాజీ దేశముఖ్ (జనసంఘ్) ఎస్.కె.పాటిల్ (బి. కె. డి) జార్జి ఫెర్నాండెజ్ (ఎస్. ఎస్. పి) శ్రీమతి సుచేత కృపలానీ, శ్రీ బనారసీదాస్ ప్రభృతులు సంతకాలు చేశారు.

## ముఖ్యమంత్రుల సమావేశంపై ఖోస్లా విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28

ఖాళీగా వున్న ఎమిటి తగ్గించు సమస్య నిర్ణయించడం ముఖ్యమంత్రుల సమావేశం వాయిదా వేసినందుకు రాజ్యసభ ఉపాధ్యక్షులు శ్రీ వి. డి. ఖోస్లా తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.

ఈ విషయాన్ని కేంద్ర కమిటి నిర్ణయానికి వదిలి వేయవలసిన అవసరం లేదని నేను విమర్శలేసిన ప్రకటనలో ఆయన తెలియచేశారు. ఈ సమస్యను పరిష్కరించటానికి ముఖ్యమంత్రులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించలేదని ఆయన పేర్కొన్నారు.

## రామగుండానికి ప్రత్యేక బస్సులు

### ఎరువుల ప్రాజెక్టు ప్రారంభోత్సవ సందర్భంగా

హైదరాబాద్, సెప్టెంబరు 29

రామగుండంలో ఎరువుల ప్రాజెక్టు కేంద్ర పెట్రోలియం మంత్రి శ్రీ త్రిగుణసేన్ ప్రారంభోత్సవం చేయనున్నారు. ఈ ఉత్సవానికి హాజరయ్యే ప్రజలకొరకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ ప్రత్యేక బస్సులను వేసింది.

కరీంనగర్‌నుంచి ఉదయం 7 గంటల నుంచి ప్రతి అరగంటకు, మంథెన నుంచి ఉదయం 6 గంటకు 9 గంటకు, పెద్దపల్లి నుంచి ప్రతి అరగంటకు, హుజూరాబాద్, జగిత్యాల, సిద్దిపేట, సంగారెడ్డి, కామారెడ్డి, విజయవాడ, హనుమకొండల నుంచి కూడా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు.

## తుది క్షణాలు

(1 వ పేజీ తరువాయి)

డాక్టర్లు తలలు వాల్చుకునేవరికి అప్పటివున్న వాడు నాజర్ పోయారని గుర్తించారు.

అబ్దుల్ గమాల్ నాజర్‌కు పంచవర్షం క్రితం ఒకసారి గుండెపోటు వచ్చింది. అప్పుడు ఆయన ఒక సోవియట్ గుండె వైద్య నిపుణుని కలుసుకున్నారు.

తనకు చెక్కు కారణాలవల్ల ఇన్‌ఫ్లుయంజా వస్తున్నదని నాజర్ అప్పుడు తెలియజేశారు.

కైరోలో ఇటీవల జరిగిన అరబ్‌రాజ్యాల శిఖరాగ్రసభ సందర్భంగా ఆయన ఆరోగ్యమెగుర్చి ప్రశ్నించడం జరిగింది.

"పురుషులు, స్త్రీలు, పిల్లలు మరణిస్తున్నారు.....మరణంగూడ ఎప్పుడో ఒకసారి మరణించాల్సిందే" అనిఆయన జవాబిచ్చారు.

రోజుకు ఆయన 14గంటలసేపు పనిచేసేవారు. ఇంతసేపు పనిచేయగూడదని సోవియట్ హృద్రోగ నిపుణులు డాక్టర్ చజోవ్ ఇంకముందు ఆయనకు సలహా యిచ్చారు.

తిరిగి తమ ఆరోగ్యాన్ని పరీక్షచేయించుకొనుటకు సోవియట్ హృదయకు వస్తానని డాక్టర్ చజోవ్‌కు నాజర్ వాగ్దానంచేశారు.

కాని ఆ వాగ్దానం వాగ్దానంగానే మిగిలిపోయింది.

## 40 రోజుల సంతాపం

జార్డాన్‌లో 40 రోజులపాటు సంతాప దినంగా పాటించడంజరుగుతుందని అమ్మాన్ రేడియోలో రాజమాన్సేన్ ప్రకటించాడు.

సిరియాలోనూ 40 రోజులపాటు జాతీయ సంతాపదినాలను పాటిస్తుంది. ఈ మేరకు డెమాస్కస్‌లో ప్రధానమంత్రి కార్యాలయం ఉంది ఒక ప్రకటన వెలువడింది.

అరబ్ ప్రజల కంటను వాస్తవం చేసేదను నాజర్ తమ జీవితాన్ని అంకితం చేశారని తమన్నారు.

విముక్తి పోరాట రణ రంగం నుండి నాజర్ అధ్యక్షులయ్యారని తమ పూర్వపు పూర్వక సంతాపాన్ని ఉపాధ్యక్షులు వాదర్‌కు తెలియ చేశారు.

సూడాన్ అధ్యక్షులు గాఫార్ ఎల్ నిమిరి తమ సంతాపాన్ని టెలిఫోన్ ద్వారా ఉపాధ్యక్షులు వాదర్‌కు తెలియచేశారు.

నాజర్ మరణవార్త అందగానే టీడుల్లో సంతాప సూచకంగా పరంగులు ప్రేల్చి బద్దాయి.

నాజర్ పాతికసాయం వుండిన అధ్యక్ష భవనానికి అంతోపరంగాలు వివారవడం లైన ఆఖరిసారి చేసుకుంటున్నారు.

తదుపరి పనుల "నాజర్ ఇంకా తనిపోలేదు. విజయం సిద్

## గిడ్డంగుల కార్పొరేషన్ ప్రగతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26

కేంద్ర గిడ్డంగుల కార్పొరేషన్ 1969-70 లో రు. 36.02 లక్షల లాభం గడించింది. కార్పొరేషన్ వార్షిక వివేదిక ఈ విషయం తెలియచేసింది.

కార్పొరేషన్ రు. 48.45 లక్షల పన్ను లకు చేటాయింగా మొత్తం వ్యాపారంపై రు. 37.57 లక్షల నికర లాభాన్ని గడించింది.

నిల్వల వసూళ్ళపైనే రు. 347.21 లక్షలు చర్చించి, గత సంవత్సరం రాబడి రు. 273.77 లక్షలు మాత్రమే.

వేడిక్కడ జరిగిన కార్పొరేషన్ కి వ వార్షిక సమావేశాన్నుద్దేశించి, కార్పొరేషన్ చైర్మన్ శ్రీ మహమ్మద్ ప్రసంగించారు. కార్పొరేషన్ ప్రగతిని ఆయన వివరించారు.

కార్పొరేషన్ కేంద్రాల సంఖ్య 198 మంది 128 కు పెరిగింది. నిల్వ శక్తి 1.124 మిలియన్ టన్నులనుండి 1.2.73 మిలియన్ టన్నులకు పెరిగింది.


వాయిదాలవద్ధతిని ట్రాన్సిస్టర్

నెలకు రు. 10/- చెల్లించి ఆల్ ఎలక్ట్రిక్ స్టాండర్డ్. ట్రాన్సిస్టర్ (జపాన్ మోడల్) డబుల్ స్పీకర్. 3 బ్యాండ్లు. 6 ట్రాన్సిస్టర్. నైట్ లాంప్ నిగించినది పొందండి. నగద రు. 300/- ల

వేడే అడ్డికివ్వండి:

CAPITAL AGENCIES (V.V.)
ROOPNAGAR, DELHI-7.


## పాక్ - నేపాల్ ప్రాచీన సంబంధాలు

### యాహ్యాఖాన్ ప్రశంస

ఖాట్మండు, సెప్టెంబరు 28

పాకిస్తాన్ - నేపాల్ దేశాలమధ్య ప్రాచీన కాలంనుండీఉన్న సంబంధాలను పాకిస్తాన్ అధ్యక్షుడు యాహ్యాఖాన్ ప్రశంసించారు. బౌద్ధసంస్కృతీ వైభవం అలారాశి తక్షశిల స్వస్థలం పాకిస్తాన్‌లో ఉందని ఆయన ఉటంకించారు.

ఖాట్మండు పౌర సన్మానంలో ప్రసంగిస్తూ యాహ్యాఖాన్ పై విధంగా చెప్పారు.

ఖాట్మండులోను పేదరిక నాగరికత, బౌద్ధ నాగరికతలోనూ మొదట సంస్కృతి మూడా ప్రభావితం గావించినవని యాహ్యాఖాన్ అన్నారు. నేపాల్‌లోని సాంప్రదాయ సిద్ధమైన కళ శిల్పం ఈ సంస్కృతిక ప్రతిబింబమన్నారు.

నేపాల్‌లో నాడుగు రోజులపాటు అధికార యాత్ర నర్యటనగాను నూ హ్యాఖాన్ వచ్చారు.

వర్తమాన దేశాలమధ్య మ్యూంగా అని ఇరుగుపొరుగు దేశాలైనప్పుడే మరింతగా సహకారం పెంచాల్సిన అవసరత ఉందని ఆయన అన్నారు.

1965 భారత పాకిస్తాన్ యుద్ధం 1963,65 సరిహద్దులను అయిన వివరించి వాటిని తన దేశం తప్పకుండా నిలబెడుతుంది అని పాకిస్తాన్ ఆర్థిక పరిస్థితి దిశగా పురోగమిస్తున్నదనటానికి జాన్మాణం అని యాహ్యాఖాన్ అన్నారు.

# గుత్త నిరోధక చట్టానికి సవరణ

### శ్రీ రఘునాథరెడ్డి వెల్లడి

మద్రాసు, సెప్టెంబరు 28

సేనేటింగ్ ఏజెన్సీ పద్ధతి రద్దు అయి నందువల్ల, గుత్త నిరోధకచట్టం నిర్వీర్యమై పోయిందని, దానిని సవరించటం అవసరమని కంపెనీ వ్యవహారాల మంత్రి శ్రీ వి. రఘునాథరెడ్డి నేడు యిక్కడ పత్రికల వారితో అన్నారు.

వర్తక సంస్థలు గుత్త సంఘాలుగా కంపెనీలను స్వతంత్రంగా నిర్వహించేందుకు ఈ సవరణ అవసరమౌతుందని ఆయన అన్నారు.

సంక్రమణ (అభివృద్ధి, క్రమబద్ధం) చట్టం గుత్తనిరోధక చట్టాలలో సవరణల వైపు ప్రయత్నాలు ఏవీ లేవని ఆయన మరో ప్రశ్నకు సమాధానమిచ్చారు.

మాజీ కాంగ్రెస్ శాసనసభ్యుడు, ప్రత్యేక పౌర్యాణి రద్దుకున్న పార్లమెంటు అమోదించిన పేటెంటు బిల్లుకు ఆర్థికపరమైన ప్రాధాన్యత వున్నదని ఆయన అన్నారు.

కాంగ్రెస్ నాయకుడు కె. కామరాజ్ "పారిశ్రామికవేత్తల దళారి". కాని పేటెంటు బిల్లు దేశ అర్థిక జీవనం, చరిత్రలో మైలురాయి అని ఆయన అన్నారు. దీని ప్రయోజనాలు ఒకటి, రెండు సంవత్సరాలలో కనవస్తాయని ఆయన అన్నారు.

### కాంగ్రెస్ ఫోరం

అక్టోబరు 3 వ తేదీనుండి ప్రారంభమయ్యే కాంగ్రెస్ ఫోరం, కాంగ్రెస్‌ను కార్యకర్తల పార్టీగా పునర్వ్యవస్థీకరించాలని ఎదురు చూస్తుందని శ్రీ రెడ్డి పత్రికల వారికి చెప్పారు.

పార్టీని పునర్వ్యవస్థీకరించే సమగ్ర పథకాన్ని ఫోరం తయారు చేసిందని, దానిని సమావేశంలో చర్చించడం జరుగుతుందని ఆయన అన్నారు.

కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ ఫోరం, పరస్పర విరుద్ధమైన సంస్థలు కావని, ఫోరం, క్రియాశీల కార్యకర్తలతో, దాత్కాలిక స్వభావంగలిగి వుంటుందని అయన అన్నారు.

ఈ సంస్థ సభ్యత్వాన్ని చేర్చించడానికి ప్రణాళిక వేస్తుంది. ప్రజలను విద్యావంతులను చేయడంద్వారా సామాజిక సమస్యలను పరిష్కరించిన సమస్యలను చర్చిస్తుందని ఆయన అన్నారు.

అభివృద్ధి నిరోధకులు, గుత్తవ్యాపారులు, గుత్తప్రతిపత్తి గలవారు దేశానికి ఎదురైన విపత్కర పరిస్థితి వల్లనే ఈ ఫోరం ప్రాముఖ్యత పెరిగిందని ఆయన అన్నారు.

ఈ సమస్యను కేంద్ర ఆర్థికమంత్రి వై. బి. చవాన్ ప్రారంభోత్సవం చేస్తారని ఫోరం చైర్మన్ శ్రీ అమరనాథ్ విద్యాలంకార్ అధ్యక్షుడు మహాస్తావి తన్నీనుడు శ్రీ ఆర్. కె. సిన్హా తెలిపారు.

దేశంలోని వివిధ ప్రాంతాల నుండి 1000 మందికి పైగా ప్రతినిధులు, దాదాపు 50 మంది పార్లమెంటు సభ్యులు, కేంద్ర మంత్రులు, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈ సమావేశంలో పాల్గొంటారని శ్రీ సిన్హా అన్నారు.

## వర్తమాన దేశాలకు అంక్షలు లేకుండా ఆర్థిక సహాయం

బొంబాయి, సెప్టెంబరు 27

వర్తమాన దేశాలు అంక్షలు లేకుండా ఆర్థిక ఋణాల విషయమై అధ్యయనం జరపి నిపుణుల "పెరిహెరస్" అనిన అంతర్జాతీయ ప్రత్యేక సంస్థ సమావేశంలో ఒక బృందాన్ని నియమించినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ నేడు పత్రికా విలేకరులకు వెల్లడించారు.

ప్రాథేశేలు సహా యం మీద ఒక బృందాన్ని నియమించడం హర్షణీయం అని దాదాపు అన్ని పెరిహెరస్ సమావేశానంతరం తిరిగి వచ్చిన చవాన్ అన్నారు.

వర్తమాన దేశాలకు ప్రభుత్వ రంగ సంస్థల ప్రాముఖ్యతను గుర్తించి ప్రపంచ ఆర్థిక సహాయ సంస్థలు యిస్తున్నట్లు గుర్తించాయని అయన అన్నారు.

ఆర్థిక సహాయం యివ్వడానికి వస్తుంది. అది దేశం అభివృద్ధికి ఉపయోగపడేలా సాంఘిక అవసరాలకు కాకుండా పనిచేయాలని అయన అన్నారు. ఈ సూత్రం ఒక్క భారత దేశానికేగాక అన్ని వర్తమాన దేశాలకు వర్తిస్తుందని అయన అన్నారు.

పెరిహెరస్ సమావేశంలో భారత దేశం కేవలం తనకోసమే మాట్లాడ లేదని తనపట్ల గౌరవమున్న వర్తమాన దేశాలన్నింటి తరపున మాట్లాడినదని అయన చెప్పారు.

సహాయ అవసరాలను గురించి ప్రస్తావిస్తూ, తాను ఆశావాది కాదు, నిరాశావాదిని కాదు అన్నారు. అభివృద్ధి చెందిన దేశాలు కూడా ద్రవ్యోల్బణం వంటి సమస్యలు ఎదుర్కొంటున్నాయని అయన పేర్కొన్నారు.

## మహారాష్ట్రలో సమాధుల్లోలు భూకంపం

పూనా, సెప్టెంబరు 2

వర్షం మహారాష్ట్రలోని పలు ప్రదేశాలలో మూడు క్షణాలపాటు విన్న భూమి కంపించినట్టు, ఇక్కడి కేంద్ర వాతావరణ అబ్జర్వేటరీ నిర్ధారణ చేసింది.

# భారత - సోవియట్‌ల మధ్య శాస్త్రీయ సహకారం

మాస్కో, సెప్టెంబరు 27

భారత్, సోవియట్ యూనియన్‌లమధ్య వ్యవసాయ సంస్థల మధ్య శాస్త్రీయ అంశాల పరస్పరం మార్పిడి కార్యక్రమం నిర్వహించవచ్చని భారత రాష్ట్రపతి శ్రీ గిరి నేడిక్కడ అన్నారు.

తాష్కెంట్ నగరాన్ని టిబ్లిసీలో ఇట్టి సంస్థనే నేడాయన దర్శించారు. ఇటి కార్యక్రమాల నిర్వహణకు భారత, సోవియట్ దేశాల శాస్త్రజ్ఞులను శిక్షణను వంటి వర్తుని శ్రీ గిరి ఇక్కడ అన్న మాటలను టాస్ వార్తా సంస్థ ఉటంకించింది.

నేడాయన టిబ్లిసీలోని వివిధ ప్రాంతాలు సందర్శించారు. అక్కడి మ్యూజియంను మాతృ కళనేనూ సరాన్ని అయన చూశారు.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు కుటీ కిరిలేంకో తోనే స్టాలిన్ కన్న పుత్ర డార్జీయా రిబ్లికి దర్శించారు.

శ్రీ గిరి ఇక్కడి వ్యవసాయ సంస్థల ప్రయోగాలను, ద్రాక్ష తోటలు, రకరకాల తోటలను దర్శించారు.

సోవియట్ యూనియన్‌లోకల్లా అనతి మిరుమిట్ల పండ్లు పండేది జార్జియా రిపబ్లిక్‌లోనే.

ఈ సన్నివేశ శ్రీ గిరికి ఎంతో ఆనందాన్నిచ్చింది. ఎందుకంటే తమదేశ ఈ కార్యక్రమాలు దాని అభివృద్ధికి విషయాలు గోరుస్తాయి.

ఈ సంస్థ భారత్‌లోని వ్యవసాయ కార్యాలకు తెలిసి పోయి వుంది. అభివృద్ధి చెందుతున్న వ్యవసాయ ఉత్పత్తిలో ఇక్కడి ఎన్నడూ హామీపడిగా వుంటుందని శ్రీ గిరి అన్నారు.

వ్యవసాయసంస్థ సందర్శనలో శ్రీ గిరితో పాటు సుప్రీం సోవియట్ ఉపాధ్యక్షులు అన్నా ముల్ అస్కెల్లేవ్, జార్జియా రిపబ్లిక్ సుప్రీం సోవియట్ ఉపాధ్యక్షుడు మైత్రేవ్ విలాసులు ఉన్నారు.

రాష్ట్రపతి వట్టే గురువారం బల్గేరియా రాజధాని సోఫియాకు వెళ్తారు.

# అంతర్జాతీయ న్యాయ సూత్రాలు

### ఐ. రా. సం. 25 వ వార్షికోత్సవం సందర్భంగా ప్రకటన

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబరు 28

అన్ని దేశాలు తమ భిన్నాభిప్రాయాలను తొలగించి 'మానవాళి అవసరాలు మన్నించే ఆశయంతో సహా 7 అంతర్జాతీయ న్యాయ సూత్రాలను ఐ.రా.సం. 25 వ వార్షికోత్సవ సంవత్సరంగా ఐ. రా. సం. సర్వసభ్య సమావేశం ప్రకటించవ సున్నది.

8 సంవత్సరాల నాటు ప్రమంతలో వివిధ దేశాల రాజకీయ, న్యాయ అంశాలను దృష్టిలో పెట్టుకుని వివరంగా చర్చించిన మీద ఈ ప్రకటనను రూపొందించారు. ప్రపంచ దేశాలు స్నేహ సహకారంతో పరస్పర సంబంధాలు గట్టి ఉండటానికి తమకు అంగీకారమైన సూత్రాలను ఇవి అంతర్జాతీయ న్యాయ సంకలనంలో గొప్ప విషయం కానున్నవని భావిస్తున్నారు.

"ప్రపంచ రాజ్యాల స్నేహపూర్వక సంబంధాల విషయమై అంతర్జాతీయ న్యాయ సూత్రాల ప్రకటన" అని పేరుపెట్టి ఈ ఆశయ సూత్రాలు అమ్మారు. మొదటి టిబెట్‌పై 1954 లో చైనా భారత ఒప్పందం ద్వారా జరిగింది. 1955 లో బాండుంగ్ ఒప్పందం, 1961 లో కైరో అలీన దేశాల ఒప్పందంలోనూ ఈ విధానం వుంటుంది.

ఈ ప్రకటన ముసాయిదాను రూపొందించడంలో భారత్ అత్యంత కీలకమైన పాత్ర నిర్వహించింది.

అంతర్జాతీయ వివక్షత, నిరాశాల శాంతి యుత పరిష్కారం, విదేశీ జోక్యం లేకపోవడం పరస్పర సహకారం, అందరికీ సమాన హక్కులు, ప్రజల స్వయం నిర్ణయాధికారం, అన్నదేశాల సమానార్హతలు కాలం, దేశాల మధ్య ఒప్పందాలు నమ్మదగినవి కావడం, ఈ అంతర్జాతీయ న్యాయ సూత్రాల ప్రకటనలో పేర్కొనటం జరుగుతుంది.

ఈ ప్రకటనలో 3 వేల పదాలున్నాయి. వాటిలో ప్రధానంగా ఐ. రా. సం. సూత్రాలు. ఐక్యరాజ్య సమితి సర్వ ప్రతినిధి సభ తీర్మానాలు ఉంటాయి. మరికొన్ని విషయాలపై అవగాహన ఉంటుంది.

ఈ ప్రకటనలో పేర్కొన్న అన్నివిషయాలు నిర్దిష్ట సూత్రంలో అంతర్జాతీయ పరిహారాలను ఉల్లంఘించడం సూత్రమేగాక చైనా సరిహద్దులను ఏ విధమైన చైన్యాలు, కీలకమైన సైనిక మోకాలు, అధికారములు, ఆక్రమించ యిన చైన్యాలు ఏవీ ఉల్లంఘించకూడదని, ఇంకా తరంగా సరిహద్దులు అక్రమించ కూడదని స్పష్టీకరించింది.

ఈ అంతర్జాతీయ సూత్రం, విదేశీ జోక్యం లేకుండా ఉండటం. స్వయం నిర్ణయాధికారం అంగీకార విషయమై సూత్రం ప్రకటన రూపొందించడంలో భారత ఇబ్బందులు ఎదుర్కొనవలసి వచ్చింది. ప్రాక్, పశ్చిమ దేశాలు, మూడవ ప్రపంచం అభిప్రాయాలు అన్నీ దృష్టిలో పెట్టుకుని ఈ అంశాలను రూపొందించారు.

అలీన దేశాలు, లాటిన్ అమెరికా దేశాలు ఈ "విదేశీ జోక్యం" విషయమై కారణం అంగీకార విషయమై సూత్రం ప్రకటన రూపొందించడంలో భారత ఇబ్బందులు ఎదుర్కొనవలసి వచ్చింది. ప్రాక్, పశ్చిమ దేశాలు, మూడవ ప్రపంచం అభిప్రాయాలు అన్నీ దృష్టిలో పెట్టుకుని ఈ అంశాలను రూపొందించారు.

అలీన దేశాలు, లాటిన్ అమెరికా దేశాలు ఈ "విదేశీ జోక్యం" విషయమై కారణం అంగీకార విషయమై సూత్రం ప్రకటన రూపొందించడంలో భారత ఇబ్బందులు ఎదుర్కొనవలసి వచ్చింది. ప్రాక్, పశ్చిమ దేశాలు, మూడవ ప్రపంచం అభిప్రాయాలు అన్నీ దృష్టిలో పెట్టుకుని ఈ అంశాలను రూపొందించారు.

## మహారాష్ట్రలో కరువు

పూనా, సెప్టెంబరు 28

మహారాష్ట్ర రాష్ట్రంలో కరువు ప్రదేశాలలో మూడు కోటిపాటు విన్న మాకు కంపించినట్టు, ఇక్కడి కేంద్ర వాతావరణ అబ్జర్వేటరీ నిర్ధారణ చేసింది.

## లండన్‌లో నిర్బంధితులైన అరబ్ గెరిల్లాలు

### విడుదల విషయమై చర్చలు

లండన్, సెప్టెంబరు 27

లండన్‌లో నిర్బంధింపబడిన అరబ్ గెరిల్లా యువతి 'సాలాబేలెడ్' విడుదల విషయాన్నిగురించి చర్చించేందుకు జరిగే బ్రిటిష్ ప్రభుత్వ అత్యవసర సమావేశంలో బ్రిటిష్ ప్రధాని ఎడ్వర్డ్ హీత్ పాల్గొన్నారు. అందు కాయనతనన్నిశాంతిచాలాన్నిగుర్తించవలసినదని.

మూడు వారాల క్రితం ఇజ్రాయిల్ జెట్ విమానాన్ని బలవంతంగా మళ్ళించ జేసేందుకు ప్రయత్నించిందనే ఆరోపణపై బుధవారి లీలా ఖేలెడ్‌ను లండన్‌లో నిర్బంధించారు.

జోర్డాన్‌లోని గెరిల్లా నాయకులు నల్చిన దళానికి చెందిన విమానాన్ను, 54 మంది నిర్బంధితులను విడుదల చేసినందువల్ల లీలాఖేలెడ్‌ను, మరి ఆరుగురు పాలస్తీనా గెరిల్లాలను విడుదల చేయటానికి బ్రిటన్, పశ్చిమజర్మనీ, స్విట్జర్‌లాండ్‌లు అంగీకరించాయి.

అయితే ఇంతవరకు వారిని విడుదల చేయటం జరగలేదు.

బ్రిటిష్ ప్రభుత్వ ఉన్నత ప్రధాన న్యాయ మూర్తులు ఇద్దరుకూడా మంత్రివర్గ ప్రత్యేక సమావేశంలో పాల్గొంటున్న దాన్నిబట్టి చూస్తే ఈ నిర్బంధితుల పరస్పర మార్పిడి విషయమై న్యాయసంబంధమైన విషయాలను మంత్రివర్గం చర్చించినట్టు తెలుస్తున్నది.

అమ్మాన్‌లోని గెరిల్లాలు దేవరకూగా పశ్చిమ దేశాల విమానాలపై ప్రయాణీకులను విడుదల చేసినట్లు ప్రకటించారు.

జోసాలో నిర్బంధింపబడిన ఏడుగురు గెరిల్లాలను విడుదల చేస్తారనే ఆశాభావాన్ని వారు వ్యక్తపరిచారు.

బ్రిటిష్ మంత్రివర్గం 75 నిమిషాలపాటు చర్చించింది. ఆ తరువాత విస్టర్లండ్‌లోని బెర్నెలో అమెరికా దేశాల గ్రూప్ సమావేశం ప్రారంభమైంది.

బ్రిటన్, అమెరికా, పశ్చిమ జర్మనీ, స్విట్జర్లండ్, ఇజ్రాయిల్ దేశాల ప్రతినిధులు సమావేశమై పరస్పర విషయాన్ని చర్చించారు.

ఇదిలా వుండగా, జోర్డాన్‌లో ఇటీవలి తుపాకుల గొడవలో గాయపడిన నహాయ తర్వాత బ్రిటిష్ విమానం ఒకటి బయల్దేరి వైద్యసహాయం చేయడానికి వైద్య పరికరాలు తీసుకెళ్తున్న ఆమె బ్రిటిష్ విమానంతోపాటు ఈ విమానం కూడా అమ్మాన్ చేరుకుంది.

వైద్యులు 275 పడకలతో ఒక తాత్కాలిక ఎస్పాలు చేశారు. గాయపడ్డ జోర్డాన్ వైద్యులు ఆయ రం విమానం వైద్యుల తరలిస్తుంది. ఇది పౌర విమానం కాబట్టి వైద్యక పరమైన అత్యవసరతలవల్ల. మరో పౌర విమానం బ్రిటన్ నుండి బయల్దేరి అమ్మాన్ చేరుకున్నది.

## విమాన ప్రమాదంలో మరణించిన ఉద్యోగులకు ఎక్స్‌గ్రేషియా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27

భారత ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా విధినిర్వహణలో వుండి విమాన ప్రమాదంలో మరణిస్తే వారి కుటుంబాలకు నష్టపరిహారంగా రు. 42,000 ల ఎక్స్‌గ్రేషియా యివ్వబడుతుంది.

కేంద్ర ప్రభుత్వ అన్ని శాఖలకు ఈ నిర్ణయాన్ని కేంద్ర మంత్రిత్వ శాఖ తెలియ జేసింది.

## మార్మ గోవాలో ఘర్షణ

### పెక్కు మందికి గాయాలు

పనాజీ, సెప్టెంబరు 27

ఇక్కడికి 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న మార్మ గోవాలో నేటి సాయంత్రం జరిగిన ఒక ఘర్షణలో 20 మంది పోలీసులతో సహా మొత్తం 30 మందికి పైగా గాయపడ్డారు.

మునిసిపల్ ఎన్నికల కారణంగా ఆ ఘర్షణ జరిగిందని. నేటి రాత్రి యిక్కడికి చేరిన వార్తలు తెలుపుతున్నాయి.

తీవ్రంగా గాయపడిన 7 గురిని వెంటనే ఆసుపత్రిలో చేర్చారు.

ఆ ఘర్షణలో ప్రభాకరకేర్ అనే ఒక సబ్ ఇన్‌స్పెక్టరుకు కూడా తీవ్రమైనగాయాలు తగిలాయి.

వారలందిరు వెంటనే, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసుతో సహా చాలా మంది పోలీసు ఉన్నతాధికారులు మార్మగోవాకు వెళ్ళారు.

## సోవియట్‌పై అమెరికా ఆరోపణ

### క్యూబాలో జలాంతర్గామి స్థావరం నెలకొల్పుతున్నదట

వాషింగ్టన్, సెప్టెంబరు 28

సోవియట్ యూనియన్ క్యూబాలో శాశ్వత జలాంతర్గామి స్థావరాన్ని నెలకొల్పుతున్న సూచనలు గోచరిస్తూవున్నాయని అమెరికా వైమానిక దళాల పెంటగాన్ విన్న యిక్కడ వ్రకటించింది.

ఈ స్థావరం అణు మిసైలీలను, జలాంతర్గాములను ఉపయోగిస్తుందా అన్న ప్రశ్నకు అమెరికా పత్రికలకు ప్రతినిధి సమాధానం చెబుతూ అ అవకాశం లేకపోలేదన్నారు.

ఒక సోవియట్ జలాంతర్గామి అనేక వారాలుగా క్యూబా తీరంలో ఆగి వుందని, అయితే దాని ఈ విషయాన్ని చెప్పుతున్న సమయంలో మాత్రం అక్కడ జలాంతర్గాములు లేవని అయన అన్నారు.

ఈ సోవియట్ కార్యకలాపాలను అమెరికా గూఢచారి విమానం యు.2 కనిపెట్టింది. 1962 నుండి అమెరికా విమానాలు క్యూబాపై గూఢచారి కార్యాలను నిర్వీర్యమైనగా జరుపుతున్నాయని అయన అన్నారు.

క్యూబాలో సోవియట్ యూనియన్ కీలక మైన స్థావరాన్ని నెలకొల్పడాన్ని అమెరికా చాలా తీవ్రంగా పరిగణిస్తుంది. దీనివల్ల తాము చూస్తూ మిన్నకుండకూడదని అయన చెప్పారు.

## ముర్రార్జి వ్యతిరేక ప్రదర్శన

ఇండోర్, సెప్టెంబరు 28

పిండిరేటు నాయకులు శ్రీ మురార్జీ దేశాయ్ నేడిక్కడికి వచ్చినప్పుడు అయనకు వ్యతిరేకంగా స్థానిక యువజన కాంగ్రెసు సభ్యులు ప్రదర్శన జరిపారు.

దాదాపు 500 మంది సభ్యులు ప్లేకార్డులను ధరించి శ్రీ మురార్జీ కార్డును చుట్టు చుట్టారు.





## తెలుగులో కొత్త సోవియట్ పుస్తకాలు

| | | పేజీలు | రూపాయి |
|---|---|---|---|
| 1. చిన్నారి చిరుతలు | —ఎ. లాప్షిన్ | 24 | 0.70 |
| 2. మొదలి కాజేసిన మార్కుడు | —చుకోవ్‌స్కీ | 24 | 0.50 |
| 3. కొమ్ముల గొర్రెపిల్ల | —ఎస్. హెచ్. బెయ్‌షెనాలియేవ్ | 24 | 0.80 |
| 4. హనీకేక్స్ పెడతానూ తాయం పెడతానూ | —తత్యానామ్రినా | 24 | 1.00 |
| 5. నిత్య జీవితంలో భౌతిక శాస్త్రం పార్టు II | —వై. పెరెల్మాన్ | 294 | 3.70 |
| 6. అమ్మ | —యం గోర్కీ | | |
| 7 పీలం నోట్‌బుక్ | —ఇ. కజకేవిచ్ | | |
| 8. సామ్రాజ్యవాదమూ-సోషలిజంలో చీలిక | —వి. ఐ. లెనిన్ | 24 | 0.30 |
| 9. కమ్యూనిస్టుపార్టీ ప్రణాళిక | —కె. మార్క్స్ & ఎఫ్. ఎంగెల్స్ | 94 | 0.30 |

ప్రతులకు:

విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్, విజయవాడ-2

విశాలాంధ్ర బుక్ హౌస్

సుల్తాన్ బజార్ — హైదరాబాద్


తెలుపు, ఆయింట్‌మెంట్

బి-టెక్స్

తామర, దురద, కురుపులకు

బి-టెక్స్ పౌడర్

## 1970 అక్టోబరు నెల వేలం కార్యక్రమం

1. తేదీ సమయము: 5-10-1970 ఉదయము 10 గంటలకు.
వేలం స్థలము: సెంట్రల్ ఎ. ఎస్. వి. డిపో, కర్కీ, పూనా.
స్టోర్సు: ఆర్మీ వెహికల్స్
   1. లారీ 10 టన్నుల 6x4 క్రేన్‌లతో డీజిల్ లారీ మోడల్ M. C. 3 ... 11 నెంబర్లు
   2. ట్రాక్టర్ 4x4 మీడియం AEC మేడర్ 0853... 12 నెంబర్లు
   3. ట్రాక్టర్ 6x4, 45 టన్నుల డైమండ్ 'T' కొరకు 980...8 నెంబర్లు
   4. ట్రాక్టర్ 6x4, 45 టన్నుల ప్రైలర్ డైమండ్ 'T' 980... 6 నెంబర్లు
   5. టాంక్ కవర్ షేర్మన్ V (మీడియం M4) A4 (4) ... 12 నెంబర్లు
   6. టాంక్ కవర్ షేర్మన్ III మీడియం M4 A2 (4) ... 11 నెంబర్లు
   7. టాంక్ కవర్ షేర్మన్ III మీడియం M4 A2 (4) ఇంజన్లు లేకుండా 9 నెంబర్లు
   8. ట్రైలర్ 10 CWT 2 WhLt Wt GS S. కాడ్లనెం 1MKII ... 8 నెంబర్లు
2. తేదీ సమయము: 10-10-1970 ఉదయం 10 గంటలకు.
వేలం స్థలము: సెంట్రల్ ఆర్డినెన్స్ డిపో, దెహూ పైడింగ్.
స్టోర్సు: యం. టి. స్పేర్స్ (పెద్ద మొత్తంగా)
అయిదుగురు కాంపుల్స్ ఈ క్రింద ప్రదర్శించబడును
   1. ఆర్డినెన్స్ కాంపుర్‌రూం, డిపెన్స్ పబ్లియన్, న్యూఢిల్లీ.
   2. నెం. 2 ఆర్డినెన్స్ కాంపుర్‌రూం, C/o ఆర్డినెన్స్ డిపో, బొంబాయి. 33.
   3. నెంబరు 3 ఆర్డినెన్స్ కాంపుర్‌రూం, అలిపూర్‌రోడ్, కలకత్తా.
   4. నెం. 3 ఆర్డినెన్స్ కాంపుర్‌రూం, ఇన్‌స్ట్రక్షన్ ఎస్టేట్, అంబర్తూర్, మద్రాసు
3. తేదీ సమయము: 22-10-1970 ఉదయం 10 గం॥ 30 నిలకు
వేలం స్థలము: అడ్మిరల్ సూపరింటెండెంట్, నావల్ డాక్‌యార్డ్, బొంబాయి.
స్టోర్సు: ప్లోటింగ్ క్రేన్స్.
   1. పి. డి పైలోన్-1 నెం.
   2. పి. డి. మ్యూట్-1 నెం.

1. & 2 వేలంవాళ్లు: మెస్సర్స్ సుంకర రామచంద్ర & బ్రదర్స్, 123, యం. జి. రోడ్, పూనా-1. బ్రాంచి: 40, బ్రాన్స్‌విక్ టాంబర్స్ ఎనెక్స్, రాణీ యస్. రోడ్, పోర్ట్, బొంబాయి-1.

2. కు వేలంవాళ్లు: మెస్సర్స్ ఆర్. యస్. క్రామెనస్ & కో. గాంధీవిల్లా, పి. ఓ. నాసిక్‌రోడ్, నాసిక్. బ్రాంచీలు: (1) 7/10 బోలూనాథ్ బిల్డింగ్, హార్నిమన్‌సర్కిల్, బొంబాయి-1. (2) 840 B ఇస్తూర్ మెహరోడ్, పూనా-1

పై వేలం కార్యక్రమం కారణంతెలపకనే రద్దుపరచవచ్చును/ మార్చవచ్చును. ఆ పద్ధతినే వేలం కార్యక్రమం జరుగును.

అమ్మకమునకు సంబంధించిన షరతులు, నిబంధనలు, వేలం స్థలములు మొదలగునవి మరియు, వేలమునకు సంబంధించిన కేటలాగులు అయా వేలం వాడలనుండి నేరుగా పొందవచ్చును.

డైరెక్టర్ ఆఫ్ సప్లయిస్ & డిస్పోజల్స్
సపట్ బిల్డింగ్, గ్రహంరోడ్,
బల్లార్డ్ ఎస్టేట్, బొంబాయి-1.

Davp 70/387



భారతదేశములోనూ మిగతా అన్ని దేశములలోనూ పొదుపు పాటించే వ్యవసాయదారులందరికీ ఫాలిడాల్ ముఖ్యమైన కీటక సంహారిణి

- ఫాలిడాల్ అన్ని రకముల చీడపురుగులను చంపుతుంది
- ఫాలిడాల్ వాడుకలో ఎక్కువ పొదుపు నిస్తుంది
- ఫాలిడాల్ బాగా నమ్మదగిన కీటక సంహారిణి
- ఫాలిడాల్ అంతర్జాతీయంగా ఖ్యాతిపొందిన కీటక సంహారిణి
- ఫాలిడాల్ ద్రవము స్ప్రేయర్లతో చల్లండి
- ఫాలిడాల్ పొడి నీరులేనిచోట్ల వాడండి

ప్రతి ప్యాకెట్‌లో వున్న కరపత్రాన్ని బాగా చదివి అందులో చెప్పిన ప్రకారం వాడండి. నకిలీ మందులను జాగ్రత్తగా గమనించండి-మీకు అనుకూలమైన పరిణామాలు అసలైన ఫాలిడాల్ మాత్రమే యిస్తుంది.

ఫాలిడాల్ మరియు ఇతర

BAYER నాణ్యతగల బేయర్ కెమికల్స్ మరియు

మీ పంటల రక్షణకు ఎల్లప్పుడూ గ్యారంటీ

4/692 Gujr


## లండన్‌లో విద్యాసంస్థలపై నక్సలైట్ల దాడులు

కలకత్తా, సెప్టెంబరు 28

నేడు నగరంలో విద్యాసంస్థలపై నక్సలైట్లు తెగిగి దాడిచేశారు, బ్రాంబులు విస్ఫుటించాయి.

ప్రెసిడెన్సీ కళాశాల ఎదుట నాటు బాంబు స్టాటిస్టిక్స్ డిపార్టుమెంట్లు, లైబ్రరీపై ఏడు దాడులు జరిగాయి.

ఇక్కడ కలకత్తాలో ఒక స్కూల్ పై కొందరు ఎర్రజెండా ఎగురవేశారు. వారిని నట్టుకోడానికి మిస్టీ పోలీసులక్కడికి వెళ్ళారు. తరువాత విద్యార్థులను బెదిరించి పారిపోవలసినదిగా అక్కడి ఉపాధ్యాయులు సైగలు చేయడం కనిపించింది.

ఈ సందర్భంగా ఇద్దరు టీచర్లు నలుగురు విద్యార్థులు అరెస్టు చేయబడ్డారు. వారివద్ద నుండి ఒక తుపాకి, మరొక కత్తి స్వాధీనం చేసుకున్నారు.

విశాలాంధ్ర విశ్వాస పబ్లిషింగ్ హౌస్ తరపున ప్రచురణకర్త టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: నేమాని సూర్య ప్రకాశ్, ముద్రణ: స్వతంత్ర భారత్ ప్రింటర్స్, విజయవాడ-2